# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

వెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI,


ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 02 ఫిబ్రవరి, 2025 | సంపుటి : 04 / సంచిక : 01/ పేజీలు : 8 / వెల : రూ.5/-




షర్మిలతో విజయసాయిరెడ్డి భేటీ .. వైకాపాలో కలకలం

## పట్టుపడితే.. గట్టిమేలే

- రాష్ట్రానికి నిధులు తెచ్చుకునేందుకు కేంద్ర బడ్జెట్‌లో పుష్కల అవకాశాలు
- మెట్రో రైలు, పోర్టులు, ఎయిర్‌పోర్టులకు మంచి రోజులు
- వ్యవసాయం, విద్య అభివృద్ధికి ఆస్కారం
- వ్యూహాత్మకంగా, ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లడమే కీలకం



కేంద్రం ఇది వరకే హామీ ఇచ్చిన పోలవరం, విశాఖ ఉక్కు మినహా.. ఈ బడ్జెట్‌లో నేరుగా ఆంధ్రప్రదేశ్‌కు భారీ కేటాయింపులేమీ చూపించలేదు. అలాగని రాష్ట్రానికి ఏమీ ఇవ్వలేదని కాదు. అన్నీ బడ్జెట్‌లోనే చూపించరు.

**అమరావతి:** కేంద్రం ఇది వరకే హామీ ఇచ్చిన పోలవరం, విశాఖ ఉక్కు మినహా.. ఈ బడ్జెట్‌లో నేరుగా ఆంధ్రప్రదేశ్‌కు భారీ కేటాయింపులేమీ చూపించలేదు. అలాగని రాష్ట్రానికి ఏమీ ఇవ్వలేదని కాదు. అన్నీ బడ్జెట్‌లోనే చూపించరు. విశాఖ ఉక్కుకు ఇటీవల రూ.11,418 కోట్ల ప్యాకేజీ ప్రకటించడమే దానికి నిదర్శనం. 2024–25 బడ్జెట్‌లో ఆ ప్రతిపాదన లేదు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే ఆ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లడం, ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేయడంతో... గత నెలలో కేంద్రం ప్యాకేజీ ప్రకటించింది. 2024–25 బడ్జెట్ సవరించిన అంచనాల్లోనే రూ.8,423 కోట్లు చూపించింది. ఈ బడ్జెట్‌లో మిగతా రూ.2,995 కోట్లు ప్రతిపాదించింది. రాష్ట్ర ప్రభుత్వం పట్టుబట్టి, మన అవసరాల్ని, వివరించి, కేంద్రాన్ని ఒప్పించడం ద్వారా బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయించిన నిధుల నుంచి మెజారిటీ వాటా రాబట్టుకోవచ్చడానికి విశాఖ ఉక్కు ప్యాకేజీయే నిదర్శనం. ఇలాగే వ్యూహాత్మకంగా, ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లి కేంద్రాన్ని ఒప్పించి, నిధులు తెచ్చుకోవడానికి ఈ పద్దులోనూ అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

**గరిష్ఠ ప్రయోజనం పొందే వీలు...** 2024తో ముగిసిన జలజీవన్ మిషన్ గడువును కేంద్రం 2028 వరకు పొడిగించింది. దీంతో రాష్ట్రం గరిష్ఠ ప్రయోజనం పొందే వీలుంది. పెద్ద రాష్ట్రాల్లో మెట్రో రైలు ప్రాజెక్టు లేని ఏకైక రాష్ట్రం ఏపీనే. విశాఖ,


..2వ పేజీలో

# వికసిత భారత్ లక్ష్యం..
# వృద్ధికి ఊతం

### స్వల్పకాలిక, దీర్ఘకాల లక్ష్యాల దిశలో కేంద్ర బడ్జెట్



**140 కోట్ల మంది ప్రజల ఆశలు నెరవేర్చే పద్దు..** దేశ అభివృద్ధి ప్రయాణంలో ఈ బడ్జెట్ ఓ ముఖ్యమైన మైలురాయి. ఇది 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలు నెరవేరుస్తుంది. దేశాన్ని వికసిత భారత్ వైపు తీసుకువెళ్లగలిగే యువతకు అనేక రంగాల్లో అవకాశాలను కల్పిస్తుంది. బడ్జెట్‌లు సాధారణంగా ఖజానాను నింపడంపై దృష్టి సారిస్తాయి. ఈ బడ్జెట్ ప్రజల జేబులు నింపేందుకు, పొదుపు, పెట్టుబడులు పెంచి వృద్ధికి దోహదం చేస్తుంది.



– ప్రధాని మోదీ

**సుసంపన్న భవిష్యత్తుకు బ్లూప్రింట్...** ప్రధాని మోదీ నాయకత్వంలో 'వికసిత భారత్' ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్ర బడ్జెట్ ఉంది. పేదలు, మహిళలు, యువత, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చారు. మధ్యతరగతి వర్గాల ఆదాయ పన్ను పరిమితి పెంపు నిర్ణయం గొప్ప పరిణామం. అభివృద్ధికి కీలకమైన ఆరు కీలక రంగాలను గుర్తించారు. దేశ సమృద్ధి దిశగా అడుగులు వేశారు. సుసంపన్న భవిష్యత్తుకు వాగ్దానం చేస్తూ సమగ్రమైన బ్లూప్రింట్‌గా ఈ పద్దు నిలుస్తుంది. నిర్మలా సీతారామన్‌కు హృదయపూర్వక అభినందనలు. –ముఖ్యమంత్రి చంద్రబాబు

- తొలిసారి రూ.50 లక్షల కోట్లు దాటిన నిర్మలమ్మ పద్దు
- పరిమితుల మధ్యనే అందరినీ మెప్పించే యత్నం
- 60 ఏళ్లు దాటిన వారికి బ్యాంకు వడ్డీపై పన్ను మినహాయింపు
- ఎన్నికలు జరగబోయే బిహార్‌కు పెద్దపీట

**దిల్లీ :** ప్రపంచవ్యాప్త ఆర్థిక సవాళ్లు.. అన్ని వర్గాల ప్రజల నుంచి పెద్దఎత్తున ఆకాంక్షలు.. స్వయానా ప్రధాని నరేంద్రమోదీ పదేపదే చెబుతున్న వికసిత భారత్ లక్ష్యాలు.. అధికార ఎన్డీయే కూటమి మిత్రపక్షాల వినతులు.. ఇన్నింటి నడుమ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఒడుపుగా వ్యవహరించారు. వేతనజీవుల్లో ఎక్కువమంది ఆదాయ పన్ను భారంతో సతమతం అవుతుండటంతో ఎట్టకేలకు వారికి ఊరటనిచ్చారు. ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.12 లక్షల వరకు ఆదాయాన్ని ఆర్జించేవారికి పన్నుభారం లేకుండా చేశారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి రూ.50.65 లక్షల కోట్ల అంచనాలతో శనివారం లోక్‌సభలో భారీ బడ్జెట్టును సమర్పించారు. ప్రపంచవ్యాప్త అనిశ్చితి నేపథ్యంలో నెమ్మదించిన ఆర్థిక రథాన్ని పరుగులు తీయించడానికి ఈసారి అనేక ప్రతిపాదనలు చేశారు. రక్షణ రంగానికి సముచిత కేటాయింపులు, అన్నదాతలకు ఆరు పథకాలు ప్రకటిస్తూనే దీర్ఘకాల వ్యాధులకు అవసరమయ్యే కొన్ని ఔషధాలకు సుంకాలు మినహాయించారు. కొత్తగా 75 వేల మెడికల్ సీట్లు, కిసాన్ క్రెడిట్ కార్డులు, విద్యారంగంలో కృత్రిమ మేధ వినియోగం, బీమా రంగంలో విదేశీ పెట్టుబడుల పరిమితి పెంపు, వృద్ధులకు వచ్చే బ్యాంకు వడ్డీపై పన్ను మినహాయింపు పెంచడం, లిథియం అయాన్ బ్యాటరీలకు ప్రోత్సాహకాలు వంటివి అనేకం ఈ బడ్జెట్లో ఉన్నాయి. జీడీపీలో 4.4 శాతానికి ఆర్థిక లోటు పరిమితం అవుతుందని ప్రభుత్వ అంచనా.



> వికసిత భారతదేశంలో పేదరికం ఉండదు. నాణ్యమైన విద్య, వైద్యం అందుబాటులోఉంటాయి. ప్రతి ఒక్కరినీ సమ్మిళిత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాం. ఆర్థిక వ్యవస్థలోని ప్రతి అంశాన్నీ స్పృశించేలా బడ్జెట్‌ను రూపొందించాం. – నిర్మలా సీతారామన్...


**డిమాండును పెంచేలా..** ప్రభుత్వం నిర్దేశించుకున్న స్వల్ప, దీర్ఘకాల లక్ష్యాలను ఛేదించేలా నిర్మలా సీతారామన్ కసరత్తు చేశారు. స్వల్పకాల లక్ష్యం కింద ఈ నెలలో జరగబోయే దిల్లీ అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి నిలిపినట్లు కనిపిస్తోంది. మధ్యతరగతి వేతన జీవులకు ఆదాయపు పన్ను మినహాయింపులు ప్రకటించడం దేశ రాజధానిలో భాజపాకు సానుకూల వాతావరణం కల్పించే అంశం. బిహార్‌కు విభిన్న ప్రాజెక్టులు ప్రకటించడం వెనుక ఈ ఏడాది చివరలో జరిగే ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్టికోణం ఉందన్న విషయం స్పష్టంగా కనిపిస్తోంది. దీర్ఘకాల లక్ష్యాలైన ఆర్థిక సంఘటితత్వం, ఉద్యోగాల కల్పన, వృద్ధిరేటుకు ఊతమిచ్చేందుకు వీలుగా డిమాండ్‌ను పెంచేందుకు భిన్నమైన నిర్ణయాలు ప్రకటించారు. పన్ను వసూళ్లు బాగుండటంతో గత ఏడాది లక్ష్యంగా నిర్దేశించుకున్న 4.9% ఆర్థిక లోటు 4.8 శాతానికి

..2వ పేజీలో


# రాయలసీమను రతనాల సీమగా....
# మారుస్తాం..!

### రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
### అన్నమయ్య జిల్లా సంబేపల్లిలో ఇంటింటికీ వెళ్లి
### పెన్షన్ల పంపిణీ అనంతరం ప్రజావేదికలో ప్రసంగం

**అన్నమయ్య జిల్లా :** రాయలసీమను రతనాల సీమగా.మారుస్తామని, ఈ ప్రాంతాన్ని ఉద్యాన హబ్ గా మార్చి.. రాష్ట్రంలో.ప్రధాన ఆదాయ వనరుగా అభివృద్ధి చేస్తాం.. అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా పర్యటనలో భాగంగా శనివారం సంబేపల్లే మండల కేంద్రమైన సంబేపల్లే గ్రామంలో.. లబ్దిదారుల ఇంటివద్దకు వెళ్ళి ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్ మొన్ని పంపిణీ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా వేధిక కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. ఈ సంధర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధానిలో ఐటి భవనం నిర్మించేందుకు, సాఫ్ట్ వేర్ రంగానికి తాను చేసిన సేవలను గుర్తు చేశారు. ప్రస్తుతం అమెరికా తలసరి ఆదాయం కన్నా మన తెలుగు యువత రెండు శాతం అధికంగా ఉందంటే.. ఐటి ఉద్యోగాల వల్లనే అన్నారు. ప్రస్తుతం గ్రామీణ యువతకు సైతం అత్యంత సులభతరంగా ఆదాయ వనరుగా మారిన "వర్క్ ఫ్రమ్ హోమ్" ను కాస్తా వర్క్ "ఫ్రమ్ నైబర్ హోమ్" విధానాన్ని అమలులోకి తీసుకోస్తమన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా వివిధ నగరాల్లో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేస్తున్న పలువురు సంబేపల్లే



మండలంలోని స్థానికుల మనోభావాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. నవ్యాంధ్ర ప్రదేశ్ నిర్మాణానిని నాంది పలికిన మన రాష్ట్ర



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి కృషి ఫలితంగానే రాష్రంలో సాఫ్ట్ వేర్ రంగానికి ఉజ్వల భవిష్యత్తు అందుతోందని రాష్ట్ర రాజధానిలో మరిన్ని ఐటి కంపెనీలు వచ్చే అవకాశాలను వున్నాయని రానున్న రోజుల్లో ఐటి నైపుణ్య శిక్షణా కార్యక్రమాల ద్వారా రాష్ట్ర యువతకు మరిన్ని ఐటి ఉద్యోగ అవకాశాలు అందుతాయని పలువురు ఐటి ఉద్యోగులు ఆకాంక్షించారు. ఈ ఐదేళ్లలో రాజధాని అభివృద్ధి చెందుతుందనడంలో అతిశయోక్తి లేదని ఐటి యువత ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో కూరగాయలు సాగుచేసే రైతులు అధికంగా వున్నారని.. అయితే ప్రతి ఏడాది పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక అనేక మంది రైతు కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి ఖచ్చితంగా మద్దతు ధరను ప్రతి పంటకు అందిస్తామన్నారు. ఐటి రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ పాటు పడుతోందని, సాఫ్ట్ వేరే రంగం ద్వారా వర్క్ ఫ్రేమ్ హోమ్ విధానంలో ఎంతో మంది గ్రామీణ యువతకి ఉజ్వల భవిష్యత్తును అందిస్తుందన్నారు. రాయలసీమలో ఉద్యానపంటలకు పుట్టినిల్లుగా మారిందని, అది మన రాయలసీమ జిల్లాల ప్రధాన ఆదయవనరుగా మార్చుకోవాలన్నారు. మరోవైపు ఐటి నైపుణ్యంతో రాయలసీమ యువత రస్త్రానికి



వన్నె తెస్తోందన్నారు. ఐటి, ఉద్యాన, వ్యవసాయ రంగాలను సమ్మిళితం చేసి రాయల సీమా ప్రాంతాన్ని రతనాల సీమాగా మరుస్తామన్నారు. ఇదేళ్లలో గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎడారిగా మార్చిందన్నారు. తీరి రాష్ట్రాన్ని 6 నెలల్లోనే సస్యశ్యామలం చేసుకోగలిగాం అంటే.. మీరిచ్చిన అవకాశమే అన్నారు. రాయలసీమలో ప్రధానంగా రాయచోటి నియోజకవర్గంలో ఊహించని విజయాన్ని అందించారన్నారు. రాయలసీమలోని అన్ని ప్రాంతాలకు నీటి వనరును కల్పిస్తే.. ఇక్కడ బంగారు పంటలు పండుతాయన్నారు. ఆ దిశగా.. రాష్టంలో పెండింగా ప్రాజెక్టును పూర్తి చేసి.. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. రాయలసీమకు నీరిచ్చిన నందమూరి తారక రామారావు రాయలసీమను రతనాల సీమాగా మార్చే దిశగా అడుగులేశారని...అదే బాటలో ఈ ప్రాంతాన్ని సుభిక్షం చేస్తామన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ సిటీ గ్లోబల్ సిటీగా ప్రసిద్ధి గాంచిందంటే అందుకు నాంది పలికినది అప్పటి మన ప్రభుత్వమే అని ప్రపంచమే చెబుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర రాజధాని

..2వ పేజీలో

# రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం..!

**(మొదటిపేజి తరువాయి)** అమరావతికి కూడా ప్రపంచ స్థాయి గుర్తింపును తీసుకు వస్తామన్నారు. మన ఇంటిమీదనే సోలార్



పవర్ ను ఉత్పత్తి చేసే దిశగా అడుగులేస్తున్నాం అన్నారు. పేదల సేవలో జిల్లా కలెక్టర్ల మొదలు.. గ్రామ కార్యదర్శుల వరకు క్షేత్ర స్థాయిలో సేవలు అందిస్తున్నారన్నారు. గుడ్ గవర్నెన్స్ లో భాగంగా.. వాట్సాప్ ద్వారా.పౌర సేవలను అందించే సరళమైన సదుపాయాన్ని కల్పించామన్నారు. ఉచిత వంట గ్యాసు, నిరంతర సోలార్ పవర్ సదుపాయాలను అందించడంతో పాటు.. పెన్షన్ల మొత్తాన్ని పెంచి 1వ తేదీనే పంపిణీ వంటి చేస్తున్నామన్నారు. అధికరంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధి పనులను ఆచరణలోకి తెచ్చామన్నారు. నా ప్రజల నమ్మకాన్ని నేను ఎప్పుడూ ఒమ్ము చేయనని చెబుతూ.. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించాం.. అందుకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించాం. వాటిని ఆచరించి.. ఫలితాలను అనుభవించాల్సి బాధ్యత మీ చేతుల్లోనే ఉందన్నారు. చెప్పినట్లుగానే.. మన ప్రభుత్వం




వచ్చాక విశాఖకు రైల్వే జోన్ తీసుకువచ్చిన ఘనత మనదే అన్నారు. రాష్ట్రంలో ప్రధానంగా సంపద సృష్టించాలి, తలసరి ఆదాయాన్ని పెంపొందించాలి అన్నారు. 2047 నాటికి దేశ ఆదాయంలో 12 శాతం అధికంతో.. 58 శాతం ఆదాయ రేటును పెంచేలా ప్రణాళికలు, చర్యలు చేపట్టామన్నారు. ప్రస్తుతం 64 లక్షల మందికి పెన్షన్ల మొత్తాన్ని పెంచామంటే పేదవారిపై మన ప్రభుత్వానికి వున్న బాధ్యత, విశ్వాసాన్ని తెలుపుతోందన్నారు. వంటింటి మహిళలకు దేశంలో మొట్టమొదటి సారిగా దీపం పథకం ద్వారా గ్యాసు సిలిండర్ సదుపాయాన్ని, దీపం-2 పథకం ద్వారా ఏడాదికి 3 ఉచిత సిలిండర్లను అందించిన ఘనత మనదే అన్నారు. దాదాపు 28 రకాల పెద ప్రజలకు ఆర్థిక భరోసాను ప్రజలకు అందిస్తూ ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచుకుంటున్నామన్నారు. వర్క్ ఫ్రమ్ హెూం విధానంతో ఐటి యువత ఇంటివద్దనే వుంటూ తల్లిదండ్రులు, కుటుంబ బాధ్యతలను చేపడుతున్నారన్నారు, గత అయిదేళ్లలో ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారో.. ఈ 6 నెలల్లో అన్నీ ఇబ్బందులను తొలగించే మార్గదర్శకాలను సృష్టించామన్నారు. తెలివితేటలతో పనిచేస్తే.. ఏదయినా సాధ్యం అని.. అమలాపురం కంటే అనంతపురం ఆధాయాన్ని పెంచగలిగామన్నారు. రాయలసీమలో ప్రతి ఏకరాకు నీరందించి సస్యమమలం చేసేందుకు నా శాయశక్తుల కృషి చేస్తాన్నారు. రాయచోటికి శ్రీనివాసాపురం ప్రాజెక్టు ద్వారా నీరు అందిస్తామన్నారు. నీరు ప్రణధారం అని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమలో నీటిని స్టీరేకరించి రాష్ట్రంలో కోనసీమ కంటే రాయలసీమ అత్యధిక ఆధాయ వనరును సృష్టిస్తామన్నారు. చెత్త నుండి సంపదను.సృష్టించే మార్గాలను కూడా చేపట్రమన్నారు.

రాష్ట్రంలో ప్రతి గ్రామం ఆధాయ వనరుగా మారాలని, అపుడే రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిపుష్టిని సాధిస్తుందన్నారు. రాష్ట్రనికి భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టేందుకు 20 లక్షల మందికి వుద్యోగాల కల్పనలో భాగంగా కొప్పర్తి, ఓర్వకల్లు



పారిశ్రామిక వాడలు.. ఉద్యోగాల ఖిల్లాగా వెలుగొందుతున్నాయన్నారు. ప్రస్తుతం ఆర్టిఫికియల్ ఇంటెలిజెన్స్ లో ప్రావీణ్యంలో వువత సాధించాలని.. అందుకోసం టాటా ఇన్నోవేషన్ హబ్ లను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఒకప్పుడు మీ వద్దకు పాలన అన్నాం. కానీ ఇపుడు మీ చేతిలో పాలన చూస్తున్నారు. రాష్ట్రంలో వాట్సాఅప్ ద్వారా %వ%-గవర్నెన్స్ సేవలను ప్రారంభించామన్నారు. ప్రజల్లో ఆలోచనా విధానం మారాలను కోరుతున్నానన్నారు. ఐటి విధానం ఎలాంటి మార్పును తెచ్చిందో గమనించాలన్నారు. ఆర్థిక అసమానతలు తోయగించాలని.. అందుకు 15 శాతం గ్రోత్ రేట్ పెరగలన్నారు. 2047 నాటికి భారత దేశంలో ఆంద్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలోకి తీసుకువస్తామని తెలుపుతూ .. అందుకు అవసరమైన మేర రాష్ట్ర తలసరి ఆధాయం 58 లక్షలు పెంచాలన్నారు. అందుకు మన సమిష్టీ కృషి అవసరం అన్నారు. రాయలసీమలో హార్టికల్చర్, ఆంధ్రాలో ఆక్వా కల్చర్, కోస్తాలో ఆయిల్ ఫామ్ పంటలు ఆర్థిక లాభాలకు బాటలు వేసేలా చర్యలు చేపడుతున్నాం అన్నారు. సంపదను సృష్టించే మార్గాలు తెలివి తేటలతోనే వస్తాయని, ఆ తెలివి అనేది మన పిల్లల చదువులోనే వుందన్నారు. అందుకోసం మన పిల్లలకు మంచి విద్యను అందించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వునియోగం చేసుకుని.. సంపద మార్గాలను వెతుక్కోవాలన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అన్నారు. బవిష్యత్తులో జనాభా రేటును 2 శాతం పెంచేలా ప్రతి కుటుంబం జాగ్రత్త పడాలన్నారు.

# పట్టుపడితే.. గట్టిమేలే

విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టులకు తొలి దశలో రూ.22 వేల కోట్ల నిధులు కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే కేంద్రానికి డీపీఆర్‌లు కూడా పంపింది. గట్టిగా ప్రయత్నిస్తే ఈ ప్రాజెక్టులకు నిధులు తెచ్చుకోవచ్చు. కొత్తగా 120 విమానాశ్రయాలు అభివృద్ధి చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించడం.. రాష్ట్రంలో ఏడు కొత్త విమానాశ్రయాల్ని అభివృద్ధి చేయాలన్న ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యసాధనలో తోడ్పడుతుంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్ని అనుసంధానిస్తూ విమాన సర్వీసులు నడిపేందుకు ఉడాన్ పథకం ఎంతో ఉపయోగం. పౌరవిమానయానశాఖ మంత్రిగా రామ్మోహన్‌నాయుడు ఉండటం కలిసొచ్చే అంశం. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ కింద రూ.3 వేల కోట్లు, గ్రామీణ్ యోజన కింద రూ.1,500 కోట్ల వరకు తెచ్చుకునే వీలుంది. వీటితో పట్టణ ప్రాంతాల్లో 7 లక్షల ఇళ్లు, గ్రామాల్లో 1.60 లక్షల గృహాలు పూర్తి చేయవచ్చు. కొత్తగా అమల్లోకి రానున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన-2.0కి కేటాయించిన రూ.3,500 కోట్లలో రూ.200 కోట్లు, పరిశ్రమల్లోని కార్మికుల కోసం తెచ్చిన 'ఇండస్ట్రియల్ హౌసింగ్' పథకం నుంచి రూ.200 కోట్లు దక్కే అవకాశముంది.

**మౌలిక వసతుల రంగానికి ఊపిరి!** నౌకా వాణిజ్యానికి ఏపీని గేట్‌వేగా మార్చాలని చంద్రబాబు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. మారిటైమ్ బోర్డుకు ఈ బడ్జెట్‌లో కేటాయించిన రూ.25 వేల కోట్లలో మెజారిటీ నిధులు తెచ్చుకునే వెసులుబాటు ఉంది. ఎంఎస్‌ఎంఈలకు రుణ పరిమితిని రూ.5 కోట్ల నుంచి రూ.7 కోట్లకు, స్టార్టప్‌లకు రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్లకు పెంచడం ఆయా రంగాల అభివృద్ధికి తోడ్పడుతుంది. 'అర్బన్ ఛాలెంజ్ ఫండ్' కింద ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించిన రూ.10,000 కోట్ల నుంచి నిధులు తెచ్చుకోవచ్చు.

**పన్నుల్లో రూ.7 వేల కోట్లు పెరిగిన వాటా...** ఈ బడ్జెట్ ప్రకారం కేంద్ర పన్నుల్లో ఆంధ్రప్రదేశ్ వాటాగా రూ.57,566 కోట్లు వస్తుంది. గత బడ్జెట్‌తో పోలిస్తే సుమారు రూ.7 వేల కోట్లు పెరిగింది.

**పోలీసు బలగాలకు అండదండలు!** రాష్ట్రంలో పోలీసు శిక్షణ కేంద్రం (అప్పా) లేదు. గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రం ఏర్పాటవలేదు. ఈ బడ్జెట్‌లో కేంద్రం.. రాష్ట్రాల పోలీసు బలగాల ఆధునికీకరణకు కేటాయించిన నిధుల నుంచి వీటికి నిధులు రాబట్టుకోవచ్చు. క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టమ్ (సీసీటీఎన్ఎస్), మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక మౌలిక వసతుల కల్పన వంటి వాటికీ నిధులు సమకూర్చుకోవచ్చు.

**ఆ రుణాల్లో అత్యధిక వాటా!** కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కొన్ని సంస్కరణలు అమలు చేసిన రాష్ట్రాలకు.. యాభై ఏళ్ల వరకు వడ్డీ లేకుండా రుణాలు ఇచ్చేందుకు బడ్జెట్‌లో రూ.1.5 లక్షల కోట్లు ప్రతిపాదించింది. దీని కింద రుణం తెచ్చుకోవడానికి అవసరమైన అర్హతల్ని ఏపీ ఇప్పటికే సాధించింది. గట్టిగా ప్రయత్నిస్తే ఎక్కువ లబ్ధి పొందే వీలుంటుంది. కిసాన్‌క్రెడిట్ కార్డులపై పంట రుణాల్ని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచడంతో రాష్ట్రంలో 25 లక్షల మందికి పైగా రైతులకు మేలు జరుగుతుంది. కాటన్ టెక్నాలజీ మిషన్‌కు రూ.500 కోట్లు కేటాయించడం.. పత్తి సాగు, నూలు పరిశ్రమలు ఎక్కువగా ఉన్న ఏపీకి ఉపయోగం. ధన్‌ధాన్య యోజన.. రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల రైతులకు ఎక్కువ ఉపయోగపడుతుంది.

## వాట్సప్ బస్ టికెట్లు అనుమతించండి

**జిల్లాల ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు**

**అమరావతి:** రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన వాట్సప్ ఆధారిత సేవల్లో భాగంగా ఆర్టీసీ బస్ టికెట్లను.. వాట్సప్ ద్వారా బుక్ చేసుకున్న ప్రయాణికులను బస్సుల్లో అనుమతించాలని యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది. దూరప్రాంత బస్ సర్వీసులు అన్నింటా వాట్సప్ ద్వారా టికెట్ బుకింగ్‌కు అవకాశం కల్పించినట్లు పేర్కొంది. దీనిపై క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన కల్పించాలని అన్ని జిల్లాల అధికారులు, డిపో మేనేజర్లకు ఆదేశాలిచ్చింది. వాట్సప్‌లో టికెట్ బుకింగ్ ఇలా..: వాట్సప్ ద్వారా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన సేవల్లో భాగంగా.. 9552300009 నంబరుకు తొలుత హాయ్ అని మెసేజ్ పంపాలి. ఆ తర్వాత ఏయే సేవలు అందుబాటులో ఉన్నాయో చూపిస్తుంది. అందులో ఆర్టీసీ టికెట్ బుకింగ్/రద్దు అనేది ఎంపిక చేసుకోవాలి. అందులో బయలుదేరే ప్రదేశం, గమ్యస్థానం, తేదీ వంటివన్నీ టైప్ చేస్తే.. ఏయే సర్వీసులు అందుబాటులో ఉన్నాయి, సీట్ల వివరాలు చూపిస్తుంది. వీటిలో సీట్లు ఎంపిక చేసుకొని ఆన్‌లైన్, డిజిటల్ చెల్లింపులు చేస్తే సరిపోతుంది. వెంటనే బుకింగ్ చేసుకున్న వ్యక్తి వాట్సప్ నంబరుకు టికెట్ వస్తుంది.

# ఏపీ అభివృద్ధికి రెక్కలు తొడిగే బడ్జెట్ ఇది

**తెదేపా, జనసేన ఎంపీలు**

**ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి రెక్కలు తొడుగుతుందని తెదేపా, జనసేన ఎంపీలు అభిప్రాయపడ్డారు. ఈ పద్దు అన్ని వర్గాలకూ ఉపయోగపడేలా ఉందన్నారు.**

**దిల్లీ:** ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి రెక్కలు తొడుగుతుందని తెదేపా, జనసేన ఎంపీలు అభిప్రాయపడ్డారు. ఈ పద్దు అన్ని వర్గాలకూ ఉపయోగపడేలా ఉందన్నారు. తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు



శ్రీకృష్ణదేవరాయలు తన నివాసంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్టీ ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, దగ్గుమళ్ల ప్రసాదరావు, తెన్నేటి కృష్ణప్రసాద్, మతుకుమిల్లి శ్రీభరత్, జనసేన ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌తో కలిసి విలేకర్లతో మాట్లాడారు. 'కిసాన్ క్రెడిట్‌కార్డులపై ఇప్పటి వరకూ రూ.3 లక్షల వరకు రుణాలపై ఇస్తున్న వడ్డీ రాయితీని రూ.5 లక్షల రుణాల వరకు పెంచడం వ్యవసాయాధారిత ఆంధ్రప్రదేశ్‌కు మేలు చేస్తుంది. ధనధాన్య కృషి యోజనలో రాయలసీమ జిల్లాలకు ప్రయోజనం కలగనుంది. ఎంఎస్‌ఎంఈకి ఊతమిస్తూ ఎస్సీ, ఎస్టీలకు రూ.2 కోట్ల దాకా రుణం ఇవ్వాలని బడ్జెట్‌లో ప్రతిపాదించడంతో తోలు పరిశ్రమకు, బొమ్మల తయారీదారులకు మేలు జరుగుతుంది. బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రత్యేకంగా ఏం చెప్పారని అందరూ అడుగుతున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సాయం కింద రాష్ట్రాలకు ఇచ్చే వడ్డీ లేని రుణాల కేటాయింపులను రూ.లక్ష కోట్ల నుంచి రూ.1.50 లక్షల కోట్లకు పెంచారు. ఇందులో సింహభాగం ఆంధ్రప్రదేశ్‌కు వస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ కుళాయి సౌకర్యం కల్పించే జల్‌జీవన్ మిషన్ కాలపరిమితిని పొడిగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆ పథకాన్ని 2028 వరకు పొడిగించడం రాష్ట్రానికి తీపికబురే. అమరావతికి రూ.15 వేల కోట్లు బడ్జెట్‌లో పెట్టడంతోపాటు, హడ్కో ద్వారా రూ.11 వేల కోట్లు ఇప్పిస్తున్నారు. రాబోయే రోజుల్లో మరింత వస్తుంది. ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.లక్ష కోట్లతో ప్రకటించిన అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌ను రాష్ట్రం పెద్దఎత్తున ఉపయోగించుకోవడానికి వీలుంది. రాష్ట్రానికి మారిటైం ఫండ్, షిప్ బిల్డింగ్ ఫండ్ కేటాయించారు. దుగరాజపట్నం దగ్గర ఏర్పాటు చేయనున్న షిప్పింగ్ బిల్డింగ్ యూనిట్‌కు ఈ నిధి దక్కనుంది' అని చెప్పారు.

**పోలవరానికి ప్రత్యేకంగా కేటాయింపులు...** 'గత ఐదేళ్లలో బడ్జెట్‌లో పోలవరం పేరే లేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం దానికి ప్రత్యేకంగా బడ్జెట్‌లో పొందుపరిచి, కేటాయింపులు చేసింది. ఇది రూ.12 వేల కోట్లతోనే అయిపోదు. ప్రతి బడ్జెట్‌లో కేటాయింపులు పెంచుకుంటూ నాలుగేళ్లలో ప్రాజెక్టును పూర్తి చేస్తాం' అని అన్నారు.

**తెలుగువారికి గర్వకారణం: రామ్మోహన్‌నాయుడు**

కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 'దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్' అని మహాకవి గురజాడ చెప్పిన మాటతో బడ్జెట్‌ను ప్రారంభించడం తెలుగువారందరికీ గర్వకారణమన్నారు. ఈ బడ్జెట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభావం స్పష్టంగా ఉందన్నారు. జనసేన ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఆంధ్రప్రదేశ్ ఎలా అభివృద్ధి చెందుతుందో ఏడు నెలల్లోనే సాధించి చూపామన్నారు.

**రాష్ట్రానికి మేలు: శ్రీనివాసవర్మ**

కేంద్ర బడ్జెట్ అన్ని రంగాలకూ ప్రయోజనం కలిగించిందని, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు మేలు చేసేలా కేటాయింపులు చేశారని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ పేర్కొన్నారు. శనివారం ఇక్కడ తన నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం ప్రకటించిన ప్యాకేజీ మొత్తాన్ని 2024-25, 2025-26 బడ్జెట్లలో కేటాయింపుల ద్వారా అమల్లోకి తెచ్చారని పేర్కొన్నారు.

## వికసిత భారత్ లక్ష్యం..

# వృద్ధికి ఊతం

**(మొదటిపేజి తరువాయి)** పరిమితమైంది. ఆ ధైర్యంతోనే ఇప్పుడు ఆర్థికమంత్రి రూ.లక్ష కోట్ల ఆదాయాన్ని నష్టపోవడానికి సిద్ధమై మధ్యతరగతి వారికి వ్యక్తిగత ఆదాయపు పన్ను మినహాయింపు పరిధిని పెంచగలిగారు. ప్రజలచేతిలో కొంత డబ్బులుంటే వినిమయం ఊపందుకుని, దేశీయంగా పెట్టుబడులు పెరిగి, కొత్తగా ఉపాధి కల్పనకు దారితీస్తుందన్నది ఆమె ప్రణాళిక. దీనివల్లే నిర్మలా సీతారామన్ బడ్జెట్‌కు సాధారణ ప్రజల నుంచి ఇదివరకు ఎన్నడూలేనంత సానుకూలత కనిపించింది.

**పది లక్ష్యాలు..** పేదలు, యువత, రైతులు, మహిళలకు సాధికారత కల్పించడానికి పది లక్ష్యాలను నిర్దేశించుకొని దాని ప్రకారం కేటాయింపులు జరిపినట్లు బడ్జెట్ పద్దులు చెబుతున్నాయి. స్వాతంత్ర్య శతవసంతోత్సవం నాటికి భారత్‌ను వికసితం చేయాలంటే పేదరిక నిర్మూలన, వందశాతం మందికి నాణ్యమైన విద్య, వైద్యం, నైపుణ్యశిక్షణ కల్పించి అర్థవంతమైన ఉపాధి సృష్టి, ఆర్థిక కార్యకలాపాల్లో మహిళల భాగస్వామ్యం పెంపులాంటి లక్ష్యాలను చేరుకోకతప్పదన్న ఉద్దేశంతో ఆర్థికమంత్రి అడుగులు వేశారు. గ్రామీణప్రాంత వాసులకు నైపుణ్యం కల్పించి గ్రామీణ ఆర్థిక రంగంలోకి పెట్టుబడులు, సాంకేతికతను తీసుకొచ్చి ఉత్తేజపరచాలని నిర్ణయించారు. పల్లె ప్రజలకు వారు ఉన్నచోటనే ఉపాధి అవకాశాలు కల్పించి వలసలను నివారించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనిద్వారా గ్రామీణ మహిళలు/ యువత, చిన్న-సన్నకారు రైతులు, కౌలు రైతులకు సాధికారత కల్పించవచ్చన్నది ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం.

**ఎంఎస్‌ఎంఈ, అంకురాలకు అగ్రతాంబూలం..** అత్యధికమందికి ఉపాధి కల్పించే ఎంఎస్‌ఎంఈ రంగానికీ ఆర్థికమంత్రి బడ్జెట్‌లో పెద్దపీట వేశారు. వచ్చే అయిదేళ్లలో ఈ రంగానికి అదనంగా రూ.లక్షన్నర కోట్ల రుణాలు అందించడం ద్వారా నిరాటంకంగా ముందుకెళ్లేందుకు బాటలు వేస్తున్నారు. యువత ఉద్యోగార్థులుగానే మిగిలిపోకుండా తమలోని ఆలోచనలను పెట్టుబడిగా పెట్టి ఎదగడానికి వీలుగా అంకురాలకు మరో రూ.పదివేల కోట్లు అందుబాటులోకి తెస్తున్నారు. ఎస్సీ, ఎస్టీలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఒక పథకాన్ని ప్రకటించారు. అట్టడుగు వర్గాలు పైకిరావడానికి చేయూతనిచ్చే ప్రయత్నం చేశారు. ఇప్పటివరకూ పెద్దగా గుర్తింపులేని భారతీయ బొమ్మల తయారీదారులకు జాతీయ కార్యాచరణ ప్రకటించి ఆ రంగంలోని కళాకారుల ఆశలకు ఊపిరిలూదారు. 2014 తర్వాత ఏర్పడిన అయిదు ఐఐటీల్లో కొత్తగా మరో 6,500 మంది విద్యార్థులు చదువుకునేలా మౌలికవసతులు పెంచుతామని ప్రకటించడంవల్ల ఆంధ్రప్రదేశ్‌లాంటి రాష్ట్రాలకు ప్రయోజనం కలగనుంది. వచ్చే అయిదేళ్లలో కొత్తగా 75వేల వైద్య సీట్లు పెంచుతామని ప్రకటించడంవల్ల ఆ రంగం వైపు వెళ్లాలనుకుంటున్న యువతకు అవకాశాలు చేతికందనున్నాయి. కోటిమంది గిగ్‌వర్కర్లకు సామాజిక భద్రత కల్పించనున్నారు. బడ్జెట్ సమర్పణ సందర్భంగా శనివారం లోక్‌సభలో ప్రసంగిస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. చిత్రంలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ, ధర్మేంద్ర ప్రధాన్, జైశంకర్, పీయుష్ గోయల్, కిరణ్ రిజిజు, ప్రహ్లాద్ జోషి, అశ్వినీ వైష్ణవ్, కిషన్‌రెడ్డి, మన్‌సుక్ మాండవీయ తదితరులు

**జల్ జీవన్ మిషన్ పొడిగింపు...** వచ్చే మూడేళ్లలో దేశంలోని అన్ని జిల్లాల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటుచేస్తామని చెప్పడం.. ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్నవారికి సంజీవనిగా మారనుంది. రాష్ట్రాలకు మౌలిక వసతుల కల్పనకు 50 ఏళ్ల కాలానికి వడ్డీలేని రుణమిచ్చే పథకానికి కేటాయింపులను రూ.1.50 లక్షల కోట్లకు పెంచడంవల్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణలాంటి రాష్ట్రాలకు మేలుకలిగే సూచనలు కనిపిస్తున్నాయి. జల్‌జీవన్ మిషన్ 2028 వరకు పొడిగించడం ఆంధ్రప్రదేశ్‌కు అనుకూలం. దేశంలోని అన్ని రాష్ట్రాలు ఈ పథకాన్ని అందిపుచ్చుకున్నా గత వైకాపా ప్రభుత్వ నిర్వాకం కారణంగా రాష్ట్రంలో అది చతికిలపడింది. 2024తో ముగియనున్న ఈ పథకం కాలపరిమితిని 2028 వరకు పొడిగించడంవల్ల ఆంధ్రప్రదేశ్‌లోని మిగిలిన గ్రామీణులందరికీ కొళాయి నీరు దక్కే అవకాశం ఉంది. రూ.లక్ష కోట్లతో ఏర్పాటుచేసిన అర్బన్ ఛాలెంజ్ ఫండ్ నగరాలను గ్రోత్‌హబ్‌లుగా మార్చడానికి దోహదం చేయనుంది. ఉడాన్ స్కీంను మరో పదేళ్లు పొడిగించడంవల్ల చిన్న, మధ్యతరహా నగరాలనుంచి పెద్ద నగరాలకు విమాన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలను విస్తృతం చేయడం ఖాయంగా కనిపిస్తోంది. రాష్ట్రాల పోటీతత్వానికి పదునుపెట్టడానికి 2025 నుంచి మళ్లీ 'పెట్టుబడులకు స్నేహపూరిత సూచీ' తీసుకొస్తానని ప్రకటించడం ద్వారా బాగా పనిచేసే రాష్ట్రాలు పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించడం సులభం కానుంది. స్వతంత్రభారత చరిత్రలో వరుసగా ఎనిమిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టి కొత్త మైలురాయిని అధిగమించిన నిర్మల తొలిసారి రూ.50 లక్షల కోట్ల బడ్జెట్‌ను తీసుకొచ్చి భారత్‌కున్న శక్తిసామర్థ్యాలను చాటారు. ప్రధాని దీనిని ప్రజా బడ్జెట్‌గా అభివర్ణించారు.


**మోసగించే యత్నమే..** నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలతో దేశం సతమతమవుతుంటే బడ్జెట్‌పై ప్రశంసలు అందుకోవడంలో ప్రభుత్వం తీరికలేకుండా ఉంది. ఈ పద్దు ప్రజలను మోసగించే యత్నమే. గత 10 ఏళ్లలో మోదీ ప్రభుత్వం ఆదాయపన్ను రూపంలో మధ్యతరగతి వర్గాల నుంచి రూ. 54.18 లక్షల కోట్లను వసూలు చేసి ఇప్పుడు రూ.12 లక్షల కోట్లను మాత్రమే ఇస్తున్నారు. **-మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అధ్యక్షుడు**

**బుల్లెట్ గాయాలకు బ్యాండ్-ఎయిడ్ చికిత్స...** అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటివేళ దేశ ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ఒక నమూనా మార్పు అవసరం ఉంది. కానీ, ఈ విషయంలో కేంద్రం వద్ద ఆలోచనలు కరవయ్యాయి. ఈ బడ్జెట్ బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ చికిత్స లాంటిది. **-రాహుల్ గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్షనేత**

## షర్మిలతో విజయసాయిరెడ్డి భేటీ .. వైకాపాలో కలకలం

**ఆమె ఇంట్లో 3 రోజుల క్రితం సమావేశం ...3 గంటలపాటు రాజకీయాలపై చర్చలు**

**అమరావతి:** మాజీ సీఎం, వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన విజయసాయిరెడ్డి కాంగ్రెస్ ఏపీ అధ్యక్షురాలు షర్మిలతో భేటీ కావడం వైకాపాలో కలకలం రేపింది. రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించి, రాజ్యసభ పదవికి రాజీనామా చేసిన ఆయన మూడు రోజుల క్రితం హైదరాబాద్‌లో షర్మిల ఇంటికి వెళ్లారని, దాదాపు 3 గంటలపాటు రాజకీయ అంశాలపై



చర్చించారని తెలుస్తోంది. మధ్యాహ్నం అక్కడే భోజనం చేశారు. మాజీ సీఎం, ఆయన సోదరి షర్మిల మధ్య కుటుంబ, రాజకీయ సంబంధాలు సార్వత్రిక ఎన్నికల ముందు నుంచి ఉప్పు, నిప్పులా ఉన్న పరిస్థితుల్లో విజయసాయిరెడ్డి షర్మిలను కలవడం రాజకీయ వర్గాల్లో రకరకాల చర్చలకు తావిస్తోంది. విజయసాయిరెడ్డిపై అనేక సందర్భాల్లో షర్మిల ఘాటైన విమర్శలు చేశారు. వివేకానందరెడ్డి గుండెపోటుతో మృతి చెందారని విజయసాయి ప్రకటించడంపైనా ఆమె అభ్యంతరం తెలిపారు. రాజ్యసభ సభ్యత్వానికి ఆయన రాజీనామా చేసినప్పుడు.. వివేకానందరెడ్డి హత్య కేసులో ఇప్పటికైనా నిజాలు బయటపెట్టాలని షర్మిల సూచించారు. జగన్ విశ్వసనీయత కోల్పోయారు కాబట్టే విజయసాయి వైకాపా నుంచి వెళ్లిపోతున్నారనీ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో షర్మిలను ఆయన కలవడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

### గ్రామ పురవీధుల్లో దోమల నియంత్రణకు

# ఫాగింగ్ పిచికారి

**ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా దోమల ఫాగింగ్ చేపట్టిన సర్పంచ్ చల్వాది రంగమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్**





**హొళగుంద ఫిబ్రవరి 01 సూర్య న్యూస్:** ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలువాది రంగమ్మ పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్ సర్పంచ్ తనయుడు చలవాది పంపాపతిలు ముందస్తుగా గ్రామపురవీధుల్లో దోమల నివారణ కోసం ఫాగింగ్ పిచికారిని చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా గ్రామంలోని పలు కాలనీలలో విపరీతంగా దోమలు పెరిగిపోయాయని వాటిని అదుపు చేయటం కోసమే దోమల ఫాగింగును చేపట్టినట్టు తెలిపారు. అంతేకాకుండా ఫాగింగ్ ఆయా కాలనీలలో పూర్తయ్యే వరకు సిబ్బంది వెంటనే పలు జాగ్రత్తలతో ఫాగింగును చేపట్టామన్నారు. ప్రజలు కూడా సాయంత్రం కాగానే తమ ఇళ్ల వద్ద నుండి బయటకు రాకుండా వారి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, పిల్లలను సైతం ఆరోగ్యకర పరిసరాలలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుల మోటార్లను చోరీచేసే ముగ్గురు నిందితుల అరెస్ట్

**పెద్దవడుగూరు ఫిబ్రవరి 01 సూర్య న్యూస్:** మండలంలోని పొలాలలో రైతులు నీళ్ల కట్టడానికి ఏర్పాటు చేసుకున్న వ్యవసాయ మోటార్లను దొంగిలించి సొమ్ము చేసుకునే ముగ్గురు దొంగలను పెద్దవడు గూరు పోలీసులు పక్కా ప్రణాళికతో అరెస్టు చేయడం జరిగింది. రైతులు పొలాలలో ఉన్న మోటార్లను రాత్రి సమయాలలో తలారి సుధీర్ మరియు ఓబులేసు అనే నిందితులు దొంగలించి గుత్తి పట్టణంలోని వన్నూరు స్వామి ద్వారా గుజిరి అంగడిలో అమ్మేవారిని, వీరు పెద్దవడుగూరు మండలంలోని కాక పామిడి మండలంలోని రైతుల పొలాలలో మోటార్లను దొంగతనం చేసి వన్నూరు స్వామి ద్వారా గుత్తి పట్టణంలోని గుజిరి అంగడికి అమ్మి సొమ్ము చేసుకునే వారని పోలీసులు తెలియజేశారు. జల్సాలకు అలవాటయ్యి డబ్బు కోసం దొంగతనాలు చేసేవారని తెలిపారు. నిందితులు ఉన్న స్థలం పెద్దవడుగూరు ఎస్సై ఆంజనేయులకు పక్కా సమాచారం రావడంతో అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ ఆదేశాల మేరకు పెద్దవడుగూరు సీఐ సుబ్బారామయ్య పర్యవేక్షణలో పెద్దవడుగూరు పోలీస్ సిబ్బందితో కలిసి ముగ్గురు నిందితులను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.




## నారాయణ కళాశాల ను సీజ్ చేయాలి..

**ఏం ఎస్ ఫ్ నాయకులు**

**హిందూపురం ఫిబ్రవరి 01సూర్య న్యూస్** అనంతపురం నగరంలో నారాయణ విద్యాసంస్థలలో ఫీజుల వేధింపుల కారణంగా ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న విషయంపై శనివారం హిందూ పురం లోని స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో ఏం ఎస్ ఫ్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రవికుమార్ ఆధ్వర్యంలో కళ్ళకు గంతులు కట్టుకుని నిరసన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమం లోఏం ఎస్ ఫ్ నాయకులు రవికుమార్ మాట్లాడుతూ దాదాపుగా విద్యార్థి చనిపోయి వారం రోజులు కావస్తున్నా అధికారులు యాజమాన్యంపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం హేయమైనచర్య అని తక్షణమే నారాయణ విద్యాసంస్థల యాజమాన్యాల పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే కళాశాల గుర్తింపును రద్దు చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షాన దశలవారీ ఉద్యమాలు చేపడతామని తెలుపడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి ఆ కుటుంబానికి సామజికంగా,ఆర్థికంగా అదుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏం ఎస్ ఫ్ నాయకులు మధు,లోకేష్,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



### హొళగుంద కన్వీనర్‌గా

## షఫీవుల్ల ప్రమాణస్వీకారం

**హొళగుంద ఫిబ్రవరి 01 సూర్య న్యూస్:** హొళగుంద మండలానికి వైకాపా పార్టీ తరపున మండల కన్వీనర్ గా ఎం.షఫిఉల్ల శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ పెద్దలు



కార్యకర్తలతో ఏర్పాటుచేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో పార్టీ పెద్దలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పార్టీ అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేలు విరుపాక్షిల ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవాన్ని గావించారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో తమ మండలంలో తాము పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని అందుకే నియోజకవర్గంలో హొళ్లుందలో వైకాపా మెజారిటీ సాధించిందని అన్నారు. అలాగే ఇప్పటినుండి పార్టీ అభివృద్ధికి మరియు ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజలకు మోసపూరిత వాగ్దానాలను చేసి గద్దెనెక్కిందని, రానున్న ఎన్నికలలో వైకాపా గేలుపే లక్ష్యంగా తాము పని చేస్తామని అన్నారు. అలాగే తమపై నమ్మకంతో మండల కన్వీనర్ గా నాలుగోసారి ఎన్నుకున్న నేపథ్యంలో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి మరియు పార్టీ అధిష్టానానికి పెద్దలకు తాను రుణపడి ఉంటానని అన్నారు.

### విద్యార్థుల ప్రోత్సాహానికి చిరు కానుకగా...

# ఆర్థిక సహాయం అందించిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ


**రైల్వే కోడూరు ఫిబ్రవరి01సూర్య న్యూస్** సేవా సంస్థ ఆధ్వర్యంలో జనవరి 31వ తేది శుక్రవారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు మానవత నిర్వహించడం జరిగింది అంతేకాక తొమ్మిది పదవ తరగతి చదువుచున్న విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ మరియు మోటివేషన్ క్లాస్ నిర్వహించడమైనది ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉమా శంకర్ మాట్లాడుతూ మేము చదువుకునే వయసులో కుటుంబ ఆర్థిక స్థితిగతులు వసతులు సరిత ఉండేటివి కాదని నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధికి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఉన్నాయని పేద విద్యార్థులంతా



కూడా ప్రభుత్వం అందించే వనరులను సద్వినియోగం చేసుకుని విద్య ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ వై.నరసింహ మూర్తి మానవతా చైర్మన్ కె.ప్రసాద్ వర్మ , ప్రెసిడెంట్ యం. చంద్రమోహన్ రాజు, సెక్రటరీ ఆర్. చెంగల్ రెడ్డి, పి.పుల్లమ రాజు రచన పాల్గొని 9వ తరగతి 10 వ తరగతి చదువుచున్న విద్యార్థి ని విద్యార్థులకు క్రమశిక్షణ లక్షణాలు కలిగిన వున్న విద్యార్థి ని విద్యార్థులకు మొత్తం ముగ్గురికి ఒక్కొక్కరికి 300/- రూపాయల చొప్పున చిరు ఆర్థిక ప్రోత్సాహక బహుమతి తో పాటు ప్రశంసాపత్రాలు స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఇవ్వడం జరిగింది.

### ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా

## నియమితులైన చైర్మన్ కె కె చౌదరి



**రైల్వే కోడూరు ఫిబ్రవరి01 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఆంధ్రప్రదేశ్ మంత్రి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశానుసారం ఉమ్మడి గుంటూరు కృష్ణాజిల్లాల గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గ పరిశీలకుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కె కె చౌదరి గని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్న పరిశ్రమల శాఖ చైర్మన్ కె కె చౌదరి మాట్లాడుతూ నాపైన నమ్మకంతో అధిష్టానం ఇచ్చిన బాధ్యతను పెదకూరపాడు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే, నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు కలిసి యువకులైన పట్టభద్రులలో చైతన్యం తీసుకువచ్చి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి అత్యధిక మెజార్టీ వచ్చేలా కృషి చేస్తానని, అధిష్టానం నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కష్టపడి పని చేస్తానని తెలియజేశారు.

## ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి

**30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సోషల్ వెల్ఫేర్ కాలేజీ హాస్టల్ వార్డెన్ నాగమణి**

**ఏలూరు బ్యూరో/నూజివీడు ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** నూజివీడు పట్టణం లోని ఎంప్లాయిస్ కాలనీలో గురువారం రాత్రి ఏసీబీ రైడింగ్ తీవ్రసంచలనం కలిగించింది. సోషల్ వెల్ఫేర్ కాలేజీ హాస్టల్ వార్డెన్ నాగమణి 30 వేల రూపాయలు నగదు లంచం తీసుకుంటూ పట్టుబడింది. హాస్టల్లో స్వీపర్ గా విధులు నిర్వర్తిస్తున్న ఝాన్సీ అనే ఉద్యోగిని పర్మినెంట్ చేసేందుకు లక్ష రూపాయలు లంచం డిమాండ్ చేయడంతో అంత మొత్తంలో ఇచ్చికోలేనని, 50 వేలు ఇస్తానని ఝాన్సీ చెప్పడంతో బేరం కుదిరింది. ఝాన్సీ ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు ఎసిబి డిఎస్పి సుబ్బరాజు వెల్లడించారు. ఏసీబీ అధికారుల పథకం ప్రకారం 30 వేలు నాగమణికి ఇస్తున్న సమయంలో ఏసీబీ అధికారుల వలకు చిక్కింది. ఈ కేసు దర్యాప్తులో ఏలూరు ఏసీబీ సీఐ ఎం బాలకృష్ణ, కె శ్రీనివాస్, రాజమండ్రి సీఐ ఎన్ వి భాస్కరరావులు పాల్గొన్నారు.



### వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాత్రమే ఎన్నికల కోడ్ అమలు

**ఇదీ చింతలపూడి మున్సిపాలిటీ అధికారులు పనితీరు**

**ఏలూరు/చింతలపూడి బ్యూరో ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** చింతలపూడి మున్సిపాలిటీ అధికారుల పనితీరు ఎవరికి అర్థం కానీ పరిస్థితి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన నేపథ్యంలో ఎన్నికల కోడ్ మాత్రం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైస్ రాజశేఖరెడ్డి విగ్రహానికి మాత్రమే వర్తిస్తుందన్నట్లు ముసుగు వేశారు. వైయస్సార్ విగ్రహం పై ఉన్న టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యే, టీడీపీ నాయకుల ఫ్లెక్సీలకు వర్తించదన్నట్లు ముసుగులు వేయకుండా వదిలేశారు. చింతలపూడి నగర కమిషనర్ డి పావని పార్టీలకు అతీతంగా ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించాలి గాని ఒక్క రాజశేఖరరెడ్డి విగ్రహానికి మాత్రమే ఎన్నికలు కోడ్ అనే విధంగా వ్యవహరించడంపై ఆమె తెలుగుదేశం పార్టీ అనుకూలురాలుగా బహిరంగ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



### ఉత్తరప్రదేశ్ మహా కుంభ మేళా కు

## ఏలూరు నుండి 2 ప్రత్యేక బస్సులు

**ఏపియస్ ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు**

**ఏలూరు బ్యూరో ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాలో పుణ్యస్నానాలు ఆచరించాలనుకునే భక్తుల సౌకర్యార్థం ఏలూరు డిపో నుంచి రెండు ప్రత్యేక బస్సు సర్వీసులను అందుబాటులో ఉంచామని ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు తెలిపారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడ జోనల్ చైర్మన్ గా బాధ్యతలను స్వీకరించిన తర్వాత సంక్రాంతికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని, ప్రజలు ఏ విధమైన అసౌకర్యానికి గురి కాకుండా వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చామని, తద్వారా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు 1కోటి 14 లక్షల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం అదనంగా 10 లక్షల ఆదాయం పెరిగిందన్నారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణించిన ప్రతి ప్రయాణికుడికి ధన్యవాదాలు తెలిపారు. దానిని స్ఫూర్తిగా తీసుకొని ఉత్తర ప్రదేశ్ లో జరుగుతున్న మహా కుంభమేళా కు ఏలూరు డిపో నుండి ఫిబ్రవరి 4 వ తేదీన మధ్యాహ్నం 2:00 గంటలకు ఏలూరు కొత్త బస్టాండ్ నుండి రెండు బస్సులు బయలుదేరుతాయని, రిజర్వేషన్లు ఆన్లైన్ లో అందుబాటులో ఉంచామన్నారు.%తీ%ఈ బస్సులు ఏలూరులో బయలుదేరి పూరీ, కోణార్క్, భువనేశ్వర్, ప్రయాగ రాజ్ సంగమ స్థానం, కాశీ, అయోధ్య, గయా, బుద్ధగయ తిరుగు ప్రయాణంలో ఆంధ్ర రాష్ట్రంలో ప్రఖ్యాతిగాంచిన అరసవెల్లి సూర్య దేవాలయం, శ్రీ కూర్మం దర్శనం అనంతరం ఏలూరు చేరుకుంటుందన్నారు. మొత్తం 8 రోజులు జరిగే ఈ యాత్రలో రిజర్వేషన్లు చేసుకున్న ప్రయాణికులకు ఉదయం, రాత్రి అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ యాత్ర మొత్తం ఖర్చు రూ.12,500 గా నిర్ణయించామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. భవిష్యత్తులో వినూత్నమైన కార్యక్రమాలను ఆర్టీసీ సంస్థ ద్వారా చేపట్టి, ప్రజల మన్ననలు పొందే విధంగా, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు.



### శ్రీ సిద్ధేశ్వర స్వామి రథోత్సవ కంకణధారణకు

## నేడు అంకురార్పణ

**నేటి నుండి శ్రీ సిద్ధేశ్వర స్వామి రథోత్సవ వేడుకలు ఆరంభం**

**- ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా పంపన్న గౌడ్**

**హొళగుంద ఫిబ్రవరి 01 సూర్య న్యూస్ :** శ్రీ సిద్ధేశ్వర స్వామి రథోత్సవ కంకణధారణకు నేడు అంకురార్పణ జరగనుంది. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా పంపన్న గౌడ్,ఆలయ కమిటీ నిర్వాహకులు అమరగౌడ, శివనగౌడ్,రాజాసిద్ధార్థ గౌడు, నేతృత్వంలో ఏడు రోజుల పాటు వేడుకలు నిర్వహిం చనున్నారు. ఉత్సవాల నేపథ్యంలో రాజగోపురాలు, మహాప్రాకారం, తేరు బజారును శు భ్రపరిచి,విద్యుద్దీపాలతో అలంకరించనున్నారు. ఇందులో భాగంగానే వేదమంత్రాల మధ్య శ్రీ సిద్ధేశ్వర ఆలయంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు మరియు వారి కుటుంబం మేళతాళాలతో కంకణ ధారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. 5వ తేదీన నంది ఉత్సవము, 6వ తేదీన గజోత్సవము, 7న మహారథోత్సవము, 8వ తేదీన లంకా దహనము 9వ తేదీన వసంతోత్సవ కార్యక్రమాలతో రథోత్సవ ఉత్సవాలు ముగియనున్నాయని ఆలయ ధర్మకర్తలు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.



### లలితేశ్వరి హత్య కేసులో నిందితులను

# 24 గంటల్లో అరెస్ట్ చేశాం:సీఐ సుమంత్

**బిక్కవోలు ఫిబ్రవరి 01సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో గత నెల 29వ తేదీన లలితేశ్వర అనే మహిళ పక్కనే ఉన్న గోనేసంచెల గోదాంలో మృతురాలిగా పడి ఉండటం దానిపై కుటుంబ సభ్యులు ఫిర్యాదు ఇవ్వగా సీఐ సుమంత్, ఎస్సై రవిచంద్ర విచారణ చేపట్టడం జరిగింది దానిపై శనివారం సీఐ సుమంత్ పాత్రికే సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుపూడి లలితేస్వరి 33, వేలంపేట, పందలపాక గ్రామం, బికవోలు మండలం పందలపాక గ్రామం వేలంపేటలో నివాసముటుండగా గత నెల29 వ తేది ఉదయం మృతురాలు కురుపూడి లలితేశ్వరి లలిత, బిక్కవోలు మండలం పందలపాక గ్రామం వేలమపేట, మొండి వీధి లో రొం గల వెంకట రమణ మూర్తి శ్రీను కి చెందిన బరకాల కొట్టు వద్ద అనుమానాస్పద రీతిలో చనిపోయి ఉన్నందున, సదరు మృతురాలు తల్లి అయిన బోడబల్ల పద్మావతి ఇచ్చిన పిర్యాదు పై, బిక్కవోలు ఎస్సై వి. రవిచంద్ర కుమార్ అనుమానస్పద మృతి గా కేసు కట్టడం జరిగిందని ని అనంతరం తూర్పుగోదావరిజిల్లా, ఎ.స్పీ కిషోర్ నరసింహ పర్యవేక్షణలో




డి, ఎస్పి పి.విద్య ఆధ్వర్యంలో అనపర్తి సి.ఐ. సుమంత్ మరియు వారి సిబ్బంది బృందాలుగా ఏర్పడి, తూర్పుగోదావరి జిల్లా ఐటీ కోర్ టీంవారి యొక్క సహాయంతో ముద్దాయి గుంతికోలు దుర్గ ప్రసాద్ సమాచారం తెలుసుకోవడం జరిగినదని ఆయన అన్నారు దుర్గాప్రసాద్ కి మృతురాలికి ఒకే ఊరు కావడంతో సదరు పరిచయం ఇద్దరి మధ్య అక్రమ సంబందం గా ఏర్పడి నట్లు, గత కొంత కాలం గా, మృతురాలు ముద్దాయిని దూరం పెట్టినట్లు, అది మనసులో పెట్టుకుని గత నెల 29 వ తేది తెల్లవారుజామున ముద్దాయి, మృతురాలిని ఆమె పని చేస్తున్న బరకాల కొట్టు వద్దకు పిలవగా, మృతురాలు వెళ్ళినట్లు అక్కడ ఇద్దరి మధ్య వాగ్వాదం జరుగగా, ముద్దాయి ఆమెను చంపెయాలనే ఉద్దేశ్యంతో అక్కడే ఉన్న కేబుల్ వైర్ తో మృతిరాలి మెడ కు చుట్టి, గట్టిగా నొక్కి చంపేసి, అక్కడ నుండి పారిపోగా లభించిన ఆధారాలు ప్రకారం 30వ తేది రాత్రి 11.00 గం.ల సమయంలో పందలపాక గ్రామం, పందలపాక సెంటర్ వద్ద ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని మృతిరాలి మరణం వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారనే కోణంలో దర్యాప్తు జరుగుతున్నదని ఆయన అన్నారు. 24 గంటల్లో ఈ కేసును అన్ని కోణాలలో దర్యాప్తు చేసి సాంకేతిక పరిజ్ఞానము ద్వార త్వరితగతిన చేదించిన అనపర్తి సీఐ వి ఎల్ వి కే సుమంత్, బిక్కవూలు పోలీస్ స్టేషన్ సబ్-ఇనస్పెక్టర్ వాసంశెట్టి రవి చంద్ర కుమార్ మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందలు తెలియజేసారు.

# ఆరోగ్యంతోనే విద్య - కర్లపాటి

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్య మీద మనసు లగ్నం చేయగలుగుతారని కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సామాజికవేత్త





కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గత నాలుగు సంవత్సరాలుగా తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాల ప్రాజెక్ట్ సహకారంతో ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న బాలికలకు రి యూజబుల్ (పునర్ వినియోగించే ) శానిటరీ ప్యాడ్స్ ను అందజేస్తున్నామని తెలిపారు. అనంతరం 200 మంది బాలికలకు షుమారు 70 వేల రూపాయల విలువైన ప్యాడ్స్ ని అందజేశారు.కార్యక్రమానికి హాజరైన పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు షేక్ నజీమూన్ మాట్లాడుతూ స్త్రీ జీవితంలో రుతుక్రమం సాధారణమైన ప్రక్రియ అని, ఆ సమయంలో తీసుకోవలసిన పలు జాగ్రత్తలు విశదీకరించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ శారద కిషోర దశలో బాలికలు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయురాలు మాధవి లత సభకు అధ్యక్షత వహించగా, పాఠశాల మహిళా సిబ్బంది, ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ హైస్కూల్ కు
# క్రీడామైదానం కరువు


**దేవనకొండ ఫిబ్రవరి 01 సూర్య న్యూస్:** దేవనకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆటస్థలం కరువైంది. ఈ పాఠశాలలో 800 మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులు చదువు



కుంటున్నారు. ఇక ప్రధానంగా పాఠశాలలో ఆటస్థలం లేదు. పాఠశాల ఆవరణలో ముందువైపు ఉన్న కొద్దిపాటి స్థలంలోనే ఉదయం ప్రార్థన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. స్టడీఅవర్స్ సైతం అక్కడే ఏర్పాటు చేస్తున్నారు. ఆడుకునేందుకు స్థలంలేకపోవ డంతో విధిలేని పరిస్థితుల్లో డ్రిల్ పీరియడ్లలో కూడా క్లాసులోనే గడపాల్సి వస్తోంది. పట్టణంలో ప్రధాన కూడలిలో పాఠశాల ఉండడంతో ఆట స్థలానికి స్థలం కేటాయించే పరిస్థితి లేదు. దీంతో విద్యార్థినులు క్రీడలు నేర్చుకొనే అవకాశం లేకుండా పోతోంది. ఆటస్థలానికి కేటాయిస్తే సమస్య పరిష్కారం అవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. చదువుతో పాటు ఆటపాటలు నేర్చుకోవడంతో విద్యార్థుల్లో మానసిక, శారీరక ఆనందం కలుగుతుందని తల్లిదండ్రు లు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు బాలికోన్నత పాఠశాలకు ఆటస్థలం కేటాయించాలని కోరుతున్నారు.రాష్ట్ర శాప్ చైర్మెన్ రవినాయుడు జిల్లా పర్యటన లో భాగంగా ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండ ల హైస్కూల్ నందు తెలుగుయువత ఆధ్వర్యంలో స్కూల్ సమస్యలు గురించి ప్రధానంగా స్కూల్ గ్రౌండ్ కోసం రాజా సాబ్, పెద్దయ్య, మురళి, బాలరంగుడు వినతి పత్రం సమర్పించారు. అయన స్పందిస్తూ త్వరలో గ్రౌండ్ సమస్య ను ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వీరభద్ర గౌడ్ తెలిపి పరిష్కరిస్తాం అని తెలిపారు.

## ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి చే
# నందమూరి కాలమానిని ఆవిష్కరణ


**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** తెలుగు చలనచిత్ర రంగంలో మకుటం లేని మహారాజుగా వెలుగొందిన ఉమ్మడి తెలుగురాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి,



తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామా రావు అందమైన చిత్రాలతో ముద్రించిన నందమూరి చిత్రశాల-2025 కాలమానిని శనివారం స్థానిక శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరె డ్డి చేతుల మీదుగా కామనూరు గ్రామంలోని ఆయన స్వగృహంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్రనాయకులు నంద్యాల కొండారెడ్డి,నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె.వెంకటసుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, కడప పార్లమెంటరీ యస్టీ సెల్ ప్రధానకార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహా, కడప పార్లమెంటరీ కార్యదర్శి సి.సిద్ధయ్య, నందమూరి యువసేవాసమితి కార్యదర్శులు డా.మచ్చా నాగభూషణం(అఖండ), జి.ఎస్.చాంద్ బాష, తాటి సుధాకరయాదవ్, సుద్దల సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యాన్నదానానికి భూరి విరాళం

**జగ్గయ్యపేట ఫిబ్రవరి01 సూర్య న్యూస్** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న నిత్య అన్నదానానికి జగ్గయ్యపేట వాస్తవ్యులు,




మునిసిపల్ కౌన్సిలర్, జనసేన పార్టీ నాయకులు కొలగాని రాము మరియు కుటుంబం సభ్యులు రూ 1,01,116/- (లక్ష వేయి నూట పదహార్లు)విరాళంగా ఇచ్చారు.ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం ఇచ్చారు.ఈఓ ప్రసాద్ మరియు ఆలయ సిబ్బంది స్వామి వారి చిత్రపటం, ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేసారు.

# ఆలూరు నియోజకవర్గంలో వైకాపా బలోపేతానికి కృషి

### వైకాపా జిల్లా మహిళా అధ్యక్షురాలిగా మొలగవల్లి శశికళ కృష్ణమోహన్, వైకాపా జిల్లా కార్యదర్శిగా అర్థగేరి శ్రీనివాసులు

### వైకాపా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎస్కే గిరి ప్రమాణ స్వీకారోత్సవం



**కర్నూలు ఫిబ్రవరి 01 సూర్య న్యూస్:** వైస్సార్సీపీ జిల్లా కార్యవర్గ సమావేశంలో పార్టీ లో వివిధ పదవులు పొందిన వారికి శనివారం పార్టీ పరంగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని పార్టీ పెద్దలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జ్ పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి,జిల్లా అధ్యక్షులు యస్ వి మోహన్ రెడ్డి, మరియు ఎమ్మెల్యే బుసినె విరుపాక్షి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు వీరి ఆధ్వర్యంలో ఆలూరు నియోజకవర్గం నుండి జిల్లా ఉపాధ్యక్షులుగా యస్ కె గిరి, జిల్లా కార్యదర్శిగా అర్థగిరి శ్రీనివాసులు, జిల్లా మహిళా అధ్యక్షురాలిగా



మొలగవల్లి శశికళ కృష్ణమోహన్ లు అట్టహాసంగా ప్రమాణ స్వీకారాన్ని గావించారు. ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం వారు మాట్లాడుతూ వైకాపా పార్టీ తమకు బాధ్యతతో ఇచ్చిన పదవులకు న్యాయం చేస్తూ, పార్టీ బలోపేతానికి తమవంతుగా కృషి చేస్తామని ఆశాభావం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు,పార్టీ పెద్దలు, మండల కన్వీనర్స్,కో కన్వనర్స్, వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రమాదం అంచున అలారుదిన్నె వంతెన..!






**దేవనకొండ ఫిబ్రవరి 01 సూర్య న్యూస్:** దేవనకొండ ఆస్పరి వెళ్లే రహదారి అలారుదిన్నె వంతెన పై వందలాదిమంది రాకపోకలు సాగిస్తుంటారు. పూర్తిగా పాడై గుంత లుగా ఏర్పడ్డాయి ప్రమాదం ఎలా ముంచుకొస్తుందో అని వాహన దారులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం వంతెనపై భారీ రంధ్రాలుగా ఏర్పడ్డాయి. గోడలు పూర్తిగా పాడైపోయాయి కొత్తగా వంతెన నిర్మాణం చేపట్టాలని అనేక మార్లు అధికారులకు నాయకులకు విన్నవించుకున్న తీసుకున్న చర్యలు శూన్యమే. దీంతో వాహనదారులు ఎప్పుడు ఏ ప్రమాదము జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు . ఈ వంతెన పై అధికారులు నాయకులు వెళుతూ ఉంటారు మరి వాళ్ళ కంటికి కనిపిస్తాయో లేదో అని వాహనదారులు వాపోయారు.


## ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామికి భక్తులు విరాళం

**ఆత్రేయపురం ఫిబ్రవరి 01 సూర్య న్యూస్:** కేశవ స్వామికి భక్తులు విరాళం అందజేశారు. కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం ముందు పురుషరూపం



ఎనకాల స్త్రీ రూపం కలిగిన స్వయంభు శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి శనివారం భక్తులు భారీగా తరలివచ్చారు. అలాగే స్వామివారిని దర్శించుకుని విరాళం అందజేశారు. ర్యాలి గ్రామానికి చెందిన బందెల నాగరాజు,పద్మజ దంపతులు ఇద్దరూ కలిసి అన్నదాన పథకమునకు రూ.10,116 లు విరాళం ఆలయ అధికారులకు అందజేశారు. స్వామి వారి చిత్రపటం అందజేసి కృతజ్ఞతలు తెలుపమని ఆలయ తెలిపారు. అలాగే హైదరాబాద్ కు చెందిన బి. ప్రసాద్, శైలజ దంపతులు అన్నదాన పథకమునకు రూ.5,116 లు ఆన్ లైన్ పంపించారని భాగవతుల వెంకటరమణమూర్తి తెలిపారు.దాతలకు శ్రీ స్వామి వారి ఫోటో, చరిత్ర, అన్నదానం బాండ్ పంపించామన్నారు.

## వైకాపా జిల్లా దివ్యాంగుల విభాగపు అధ్యక్షులుగా మొలగవల్లి రామాంజనేయులు ఘనంగా
# ప్రమాణం స్వీకారం




**ఆలూరు రూరల్ ఫీబ్రవరి 01 సూర్య న్యూస్:** ఆలూరు మండలంలోని మొలగవల్లి గ్రామానికి చెందిన వైకాపా పార్టీ సీనియర్ నేత మొలగవల్లి రామాంజనేయులు గతంలోనే పార్టీ అధినాయకత్వం దివ్యాంగుల విభాగపు జిల్లా అధ్యక్షులుగా నియామకం చేపట్టింది. దీంతో శనివారం జిల్లా కేంద్రంలో పార్టీ పెద్దలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి ఎమ్మెల్యేలు విరుపాక్షి ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైకాపా పార్టీ కార్యనిర్వాహక సమావేశంలో వైకాపా జిల్లా దివ్యాంగుల విభాగపు అధ్యక్షులుగా ములగవల్లి రామాంజనేయులు ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకంతో మరింత బాధ్యతను అప్పగించి, తనకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని అందుకు పార్టీకి కట్టుబడి పార్టీ పటిష్టతకు మరియు అభివృద్ధికి తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు.

## బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లు పై
# సమావేశం నిర్వహణ





**హిందూపురం ఫిబ్రవరి0 1సూర్య న్యూస్** నియోజకవర్గం పరిధిలోనిలేపాక్షి శ్రీ వీరభద్ర స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఏర్పాట్ల గురించి ఆలయం నందు ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఫిబ్రవరి 25వ తేదీ నుండి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలలొ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా బ్రహ్మాండంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని , అలాగే శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా వివిధ రకాల పూజా కార్యక్రమాలు నిర్వహించాలనుకునే భక్తులు, దేవాలయం అభివృద్ధి కొరకు విరాళాలు ఇచ్చే భక్తాదులు దేవాదాయ శాఖ సిబ్బందితో రశీదు తీసుకుని డబ్బులు చెల్లించాలని ,ఆన్ లైన్ పేమెంట్ సౌకర్యం కల్పించామని కావున భక్తులు విషయాన్ని గమనించి రశీదు పొందవలసిందిగా భక్తులకు విజ్ఞప్తిగా తెలియజేశారు. అదేవిధంగా దేవాలయానికి వచ్చే భక్తులు యాత్రికులు సాంప్రదాయ దుస్తులతో రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కారనిర్వాహణాధికారి నరసింహమూర్తి, కమిటీ సభ్యులు అర్చకులు శ్రీనివాస్ కుమార్ నరసింహ శర్మ, ఆలయ సిబ్బంది మల్లికార్జున,చైర్మన్ మిత్ర మండలి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్

**మిర్యాలగూడ టౌన్ ఫిబ్రవరి1 సూర్య న్యూస్** మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ నందు కళాశాల వాకర్స్ అసోసియేషన్ సహకారంతో జనయేత్రి ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ జీవన ప్రమాణాలను మెరుగైన ఆహారపు అలవాట్ల ద్వారా మెరుగు పరుచుకోవాలని,మనం గడిపే యాంత్రిక జీవనంలో శారీరక శ్రమతో పాటు ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవడం ద్వారా జీవన ప్రమాణాలు పెంచుకోవచ్చని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు.ప్రతి నెలా క్రమం తప్పకుండా మొదటి తారీఖున మిర్యాలగూడలోని ప్రముఖ వైద్యులచే మధుమేహం,బిపి, థైరాయిడ్ మొదలగు ఉచిత పరీక్షలతోపాటు,విలువైన వైద్య సలహాలను అందిస్తున్నామని దీనిని పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ వైద్యులు సామాజికవేత్త





డాక్టర్ జాడి రాజు మాట్లాడుతూ,ప్రతినిత్యం శారీరక శ్రమతో పాటు ఆహారపు అలవాట్లలో మార్పు జీవన ప్రమాణాన్ని పెంచుకోవడానికి వీలువడుతుందని అన్నారు. ప్రతినిత్యం ఒక గంట సేపు వ్యాయామం చేయాలని,ఏ ఆహారమైనా మితంగా తీసుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు బాలాజీ,అను మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు తులసీరామ్, ఏరియా హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ నాగు నాయక్, పూజిత దంత వైద్యశాల నిర్వాహకులు వికాస్, మహాలక్ష్మి కంటి వైద్యశాల నిర్వాహకులు,అనంత నాగ్,ప్రియాంక,ప్రాణ హాస్పిటల్ నిర్వాహకులు, టి.బి విభాగానికి చెందిన సైదిరెడ్డి,వెంకన్న తదితరులు పాలొగొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## పింఛన్ల పంపిణీ ని పరిశీలించిన ఎం పి డి ఓ



**మంత్రాలయం ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** మండల కేంద్రమైన మంత్రాలయం లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ఎంపిడిఓ శనివారం పరిశీలించారు. ముందుగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఇంటి దగ్గర కు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలని సచివాలయం సిబ్బంది కి సూచించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ప్రతి నెల ఇంటి దగ్గర కు వచ్చి పింఛన్ ఇస్తూనారా? లేదా? అని లబ్ధిదారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు సువార్త మహాసభలలో పాల్గొని దైవాశీస్సులు పొందండి :పాస్టర్ జాన్ వెస్లీ

**ఏలూరు /గుండుగొలను బ్యూరో ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు మండలం గుండుగొలను గ్రామంలోని కృపా క్షేత్రములో నేటి నుండి నాలుగు రోజులపాటు యేసుక్రీస్తు సువార్త మహాసభలు వైభవంగా నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ ఈ మహా సభలలో పాల్గొని దైవాశీస్సులు పొంది సుఖ, సంతోషాలతో జీవించాలని పాస్టర్ పి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దైవజనులు పి యోహాను, సత్యకృప లు మాట్లాడుతూ గత 49 సంవత్సరాలుగా యేసుక్రీస్తు ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో ఈ మహాసభలను నిర్వహిస్తున్నామ న్నారు. ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా దైవవరం కలిగిన అనేకమంది దైవజనులతో వాక్య పరిచర్య చేయడంతో పాటు, అద్భుతమైన స్తుతి ఆరాధన, హృదయాలను కదిలించే వర్తమానాలు, రోగుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేయబడునని తెలిపారు. ఈ మహాసభలకు విచ్చేసే భక్తులందరికీ ఉచిత భోజన వసతి ఏర్పాట్లు చేసామన్నారు. ప్రజలందరూ ఈ మహాసభలలో పాల్గొని కరుణామయుని కృపా కటాక్షములు పొంది సుఖ సంతోషాలతో జీవించి ఆ దేవాది దేవునికి మహిమ కలుగునట్లు ప్రార్థించాలన్నారు. ఈ మహాసభలలో ఏసుక్రీస్తు ప్రార్థన మందిరం గాయకులచే అద్భుతమైన స్తుతి ఆలాపనలు ఆలపించి ఆ దేవాది దేవుని మహిమ పరచబడునని తెలిపారు. ఈ అద్భుత అవకాశాన్ని జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## అక్రమ పిడిఎఫ్ బియ్యం రవాణా... నిందితులు అరెస్టు:డీఎస్పీ రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ టౌన్ ఫిబ్రవరి 01సూర్య న్యూస్** : మిర్యాలగూడ పరిధిలోని వెంకటాద్రిపాలెం గ్రామం,కేశవ నగర్,జంకు తండా గ్రామానికి చెందిన ధనావత్ నరేందర్, కేతావత్ సురేష్ అనే వ్యక్తులు అక్రమ పిడిఎఫ్ బియ్యం రవాణా చేస్తుండగా పోలీస్ ల తనిఖీ నిమిత్తం పట్టుబడినారు. మిర్యాలగూడ డి.ఎస్.పి రాజ శేఖర్ రాజు మీడియా ముందు వివరాలను తెలియపరిచారు.ఈ ఇద్దరు వ్యక్తులు వివిధ చిన్న చిన్న పిడిఎస్ వ్యాపారుల వద్ద నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి అట్టి బియ్యాన్ని ఆంధ్రా ప్రాంత వ్యాపారులకు అమ్ముతున్నారు.31.01.2025 రోజు మిర్యాలగూడ మండలం,కేశవనగర్-వెంకటాద్రిపాలెం దిలావర్ పూర్ క్రాస్ రోడ్ వద్ద మిర్యాలగూడ రూరల్ ఎస్సై తన సిబ్బంది తో కలిసి వాహన తనిఖీ చేస్తుండగా రాత్రి 7.00 గంటలకు ధనావత్ నరేందర్,కేతావత్ సురేష్ లు అంతకుముందే చిల్లర వ్యాపారుల నుండి రూ: 10/- లకు కొనుగోలు చేసి కేశవ నగర్ లోని కేతావత్ సురేష్ ఇంట్లో నిల్వ ఉంచి ఉన్న 110 ఒక్కొక్కటి 50 కేజీ ల గల తెల్లటి బస్తాలలో సుమారు 55 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని టాటా ఇంట్రా మినీ వాహనము %ు+ 05 ు% 1353 లో కేతావత్ సురేష్ ఇంటి నుండి జ%శీ%కు తండా లోని ధనావత్ నరేందర్ యొక్క శ్రీలక్ష్మి మినీ ప్యాడి రైస్ మిల్ కు తరలించి అక్కడనుండి లారీ ద్వారా ఆంధ్రా ప్రాంత వ్యాపారులకు అమ్ముటకు గాను తీసుకువెళ్తుండగా పట్టుబడ్డారు.వారినుండి 55 క్వింటాల పిడిఎస్ బియ్యం, ఒక టాటా ఇంట్రా మినీ వాహనము%ు+ 05 ు% 1353 ను స్వాదినం చేసుకొని కేసు నమోదుచేసి రిమాండుకు తరలించడం జరిగిందన్నారు. సదరు ధనావత్ నరేందర్ పై 2019 నుండి ఇప్పటివరకు 10 కేసులు నమోదు అయినాయి, చివరిసారిగా ఇతనిపై %జతీ.చీశీ%. 290/2024 కేసు నమోదు అయినది. ఇతని పై నిఘా కొరకు నల్లగొండ జిల్లా ఎస్.పి ఆదేశాలమేరకు రౌడీ షీట్ తెరవబడినదని పేర్కొన్నారు.2024 సంవత్సరంలో 97 కేసులు,2025 లో 6 కేసులు మొత్తంగా ఇప్పటివరకు 103 పిడిఎస్ బియ్య%శీ% కేసులు నమోదు చేసి, 246 మంది నేరస్తులను అరెస్ట్ చేయడం జరిగినది.ఇప్పటివరకు 71వాహనాలను,590 టన్నుల పిడిఎస్ బియ్య%శీ% సీజ్ చేయడం జరిగినది.ఇట్టి నిందితులను 9 మందిపై రౌడీ షీటులు తెరవడం జరిగినది ఒకరిపై పి.డి యాక్ట్ కేసు నమోదు చేయనైనదని డిఎస్పి రాజశేఖర్ రాజు పేర్కొన్నారు.ఇట్టి కేసును ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో, ఎస్ డి పి మిర్యాలగూడ నేతృత్వంలోపి.నాగార్జున ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మిర్యాలగూడ-2 టౌన్ పి.ఎస్, మిర్యాలగూడ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ పి.లోకేష్, వారి సిబ్బంది సైదులు, ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్, సైదా నాయక్ , ఖాజాలు నేరస్తులను,పిడిఎస్ బియ్యం కలిగిన వాహనమును పట్టుకున్నారని తెలియపరిచారు.



## మాజీ ఎమ్మెల్యే పీఏ ని శాలువాతో సత్కరించిన మాజీమంత్రి కేటీఆర్

**మిర్యాలగూడ టౌన్ ఫిబ్రవరి01 సూర్య న్యూస్** మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు వ్యక్తిగత సహాయకులు, పిఏ రాంబాబు ని బి.ఆర్.ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం, తెలంగాణ భవన్ నందు మాజీమంత్రివర్యులు బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు శాలువాతో సత్కరించడం జరిగింది.



# వెంకన్న భక్తులతో కళకళలాడిన కోనసీమ

### శనివారం వెంకన్న ఆదాయం 33,62,453

**ఆత్రేయపురం ఫిబ్రవరి01 సూర్య న్యూస్:** కోనసీమ వెంకన్న భక్తులతో శనివారం కళకళలాడింది. ఏడు వారాలు ఏడు ప్రదక్షిణాలు చేస్తే చాలు ఏడేడు జన్మల పుణ్యఫలంగా పిలవబడుతున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయం చుట్టూ ఏడు ప్రదక్షిణాలు చేసి వారి మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా విశిష్ట గోదావరిలో స్నానం చేసి ఆలయం చుట్టూ గోవిందా గోవిందా అంటూ ప్రదక్షిణాలు చేశారు. అర్చక స్వాములు తెల్లవారుజామునే ఆలయ తలుపులు తెరిచి స్వామి వారి మేలుకొలుపు ప్రత్యేక పూజలు చేసి అనంతరం హారతులు ఇచ్చి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ వారి సిబ్బందితో వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రావులపాలెం సీఐ సిహెచ్ విద్యాసాగర్ వారి సిబ్బందితో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఎప్పటికప్పుడు ఆలయ పరిసరాలు పర్యవేక్షిస్తూ ప్రత్యేకంగా నిఘా పెట్టారు. అలాగే వివిధ దర్శనాలు లడ్డు విక్రయాల ద్వారా స్వామి వారి ఆదాయం స్వామి వారి ప్రత్యేక దర్శనం ద్వారా వచ్చిన రుసుము 6,29,400,విశిష్ట దర్శనం ద్వారా వచ్చిన రుసుము 11,41,400,వేదాసిర్వచనం ద్వారా వచ్చిన రుసుము 6,27,192,తులాభారం టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 250, కళ్యాణ కట్ట టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 19,680సుప్రభాత టిక్కెట్లు విక్రయం ద్వారా వచ్చిన రుసుము 20,000, లడ్డు ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము 5,18,625,ఆన్లైన్ ద్వారా ఆదాయం 1,29,472,మొత్తం రుసుము రూ: 33,62,453 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈ ఓ తెలిపారు.







## పటిష్ట పర్యవేక్షణతో సజావుగా పెన్షన్ల పంపిణీ

### పెన్షన్లు అందించే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని పటిష్ట పర్యవేక్షణతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను సజావుగా చేపట్టం జరిగిందని జిల్లా కలెక్టర్ డి. జి.లక్ష్మీశ అన్నారు.ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ.. కంచికచర్ల మండలంలోని పరిటాల, ఇబ్రహీంపట్నం మండలం మూలపాడులో పర్యటించారు. ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. శనివారం ఉదయం 6 గంటలకు పంపిణీని ప్రారంభించి, మొదటిరోజే జిల్లాలో 2,29,913 పెన్షన్లకు రూ. 98.20 కోట్లు పంపిణీని పూర్తిచేసేందుకు కృషిచేయడం జరిగిందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అధికారుల పర్యవేక్షణతో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు పెన్షన్లు అందించడం జరిగిందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. పెన్షన్ల పంపిణీని పరిశీలించిన అనంతరం పరిటాలలో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని (ఎస్‌డబ్ల్యూపీసీ) కలెక్టర్ పరిశీలించారు. ఈ కేంద్రం పూర్తిస్థాయిలో పనిచేసేలా, సామర్థ్యం మేరకు వర్మీ కంపోస్టును తయారుచేసేలా సిబ్బందికి ఆదేశాలిచ్చారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ తీరును, డ్రెయిన్లను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడారు. తడిచెత్త, పొడిచెత్తను విడివిడిగా సేకరిస్తున్న విధానాన్ని పరిశీలించారు. క్షేత్రస్థాయి పర్యటనలో కలెక్టర్ వెంట డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.



## అంబకపల్లి లో బెల్ట్ షాప్ పట్టివేత

**లింగాల ఫిబ్రవరి 01 సూర్య న్యూస్:** మండల పరిధిలోని అంబకపల్లిలో పులివెందుల రూరల్ సీఐ వెంకటరమణ ఆదేశాల మేరకు, లింగాల ఎస్ఐ మధుసూదన్ రావు సిబ్బంది, కి వచ్చిన సమాచారం మేరకు అంబకపల్లి గ్రామంలో శివ గంగిరెడ్డి ఇంటి లో బెల్ట్ షాప్ నిర్వహిస్తూ మద్యం అమ్ముతుండగా దాడి చేసి వారి వద్ద నుంచి 56 (180%ఎశ్రీ%)మందు బాటిల్స్ ను పట్టుకుని, కేసు నమోదు చేశామని సిఐ వెంకటరమణ ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు, ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్, రామాంజనేయులు, అశోక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పేట వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట ఫిబ్రవరి01 సూర్య న్యూస్** పట్టణంలో 31 వ వార్డు శాంతినగర్, విష్ణుప్రియ నగర్ లో స్థానిక తెదేపా నేతలతో కలిసి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పర్యటించారు.ఈ సందర్భంగా వార్డులోని ప్రజలు సిసి రోడ్లు, డ్రైన్లు, కరెంటు లో వోల్టేజ్ సమస్య, పెన్షన్లు తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలు తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మైనేని రాధాకృష్ణ, గింజుపల్లి రమేష్, గట్టిడి దుర్గాప్రసాద్, కానూరి కిషోర్, ధూళిపాళ్ల లక్ష్మణరావు, గింజుపల్లి వెంకట్రావు, కంచేటి గీతారాణి, పేరం సైదేశ్వరరావు, నకిరకంటి వెంకట్, సూర్యదేవర రాంప్రసాద్,మాలెంపాటి సురేష్, గుత్తా సురేష్,కళ్యాణం సూర్యప్రకాష్, కనపర్తి సత్యనారాయణ ప్రసాద్, రావూరి శ్రీను, గద్దె నాని, కసుకుర్తి రాజేష్, గింజుపల్లి కృష్ణ, దువ్వల రామకృష్ణ, వేదులాపురి సైదా, పూసల పుల్లారావు, జెట్టి సైదులు, మల్లెల వేణుగోపాలరావు, గుత్తికొండ శ్రీనివాసరావు, మల్లెల కొండయ్య, కాట్ర భాస్కరరావు, నిక్కాతె సంజయ్, దొంతిరెడ్డి కిరణ్మయి, దోనేపూడి అనురాధ, మచ్చ వాసు, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పదో తరగతి కీలకం


### ప్రతి ఒక్క విద్యార్థి 10వ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు ఫిబ్రవరి 01సూర్య న్యూస్** విద్యార్థులకు పదో తరగతి కీలకమని, ప్రతి ఒక్క విద్యార్థి 10వ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా 10 వ తరగతి విద్యార్థులకు సూచించారు.శనివారం పత్తికొండ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాలల ను ఎమ్మెల్సీ బీటీ నాయుడు,పత్తికొండ ఎంఎల్ఏ కెఈ శ్యామ్ బాబు తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ పదవ తరగతి వ%ఎ%విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ తెలిపారు.. సైన్స్, గణితం సబ్జెక్ట్ లలో సిలబస్ ఎంతవరకు పూర్తి చేశారని కలెక్టర్ అక్కడే ఉన్న సైన్స్, గణితం టీచర్లను అడిగి తెలుసుకున్నారు ... వర్చువల్ క్లాస్ లు ఏ విధంగా జరుగుతున్నాయి, సబ్జెక్ట్ అర్థం అవుతుందా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఉపాధ్యాయులు చెప్పే సబ్జెక్ట్ లలో ఏమైనా అర్థం అవ్వకపోయినా, లేదంటే క్లాసులు మిస్సయనా క్లాస్ రూమ్ లో ఉన్న ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ లలో, యూ ట్యూబ్ లో చూసి సబ్జెక్ట్ ను అర్థం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు...కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం వంట గదిలో గ్యాస్ వినియోగించడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. బియ్యాన్ని పరిశీలించారు.. వంటగది, టాయిలెట్స్ మెయింటెనెన్స్ ను చూసి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు... అదే విధంగా మంజూరైన కస్తూర్బా జూనియర్ కళాశాల కోసం స్థలాన్ని పరిశీలించాలని కలెక్టర్ పత్తికొండ ఆర్డీఓను ఆదేశించారు.పత్తికొండ ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఎవరైతే 90 శాతం మార్కులు సాధిస్తారో వారికి ఉచితంగా ల్యాప్ టాప్ లు అందచేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు...

**ఇంటర్మీడియట్ పరీక్షలకు సంసిద్ధులు కావాలి:-** డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాల విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు త్వరలో జరగనున్నాయని, పూర్తి స్థాయిలో ప్రిపేర్ కావాలని సూచించారు.. విద్యార్థులు అందరూ బాగా కష్టపడి చదివి ఫస్ట్ క్లాస్ లో పాస్ కావాలన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న వారిని స్ఫూర్తిగా తీసుకొని, మీరు కూడా అదే విధంగా జీవితంలో పైకి రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.. డా.బి.ఆర్.అంబేద్కర్ కళాశాలలో ఎక్కువ ఓపెన్ స్పేస్ ఉందని, ఆ స్థలాన్ని మల్టీపర్పస్ గావినియోగించుకోవడంతో పాటు బాస్కెట్ బాల్ కోర్టు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ కళాశాల ప్రిన్సిపల్ ను ఆదేశించారు..అనంతరం కళాశాల వంట గదిని పరిశీలించి, విద్యార్థుల కోసం వండిన వంటకాలను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థినులకు భోజనం అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పత్తికొండ శాసనసభ్యులు కెఈ.శ్యామ్ బాబు మాట్లాడుతూ త్వరలోనే ఇంటర్ పరీక్షలు రానున్నాయని ప్రతి ఒక్కరూ కష్టపడి చదవాలన్నారు. అదే విధంగా క్రీడల పట్ల కూడా యువత ఆసక్తి పెంచుకొని వాలీబాల్, చెస్, కోకో క్రీడలు ఆడడం వల్లా మానసికంగా, శారీరకంగా ఉత్సాహంగా ఉంటారన్నారు.జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రిన్సిపల్ షబానా, గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సుబ్బలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.







సూర్య
ఆదివారం 02 ఫిబ్రవరి, 2025

## రమణయ్యపేట లో ఘనంగా...
# భారతీయ కోస్ట్ గార్డ్ వేడుకలు

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 01సూర్య న్యూస్ :** స్థానిక రమణయ్యపేట లో కాకినాడ ఐడిఎ మరియు అడబాల ట్రస్ట్ ఆధ్వర్యాన ఘనంగా భారతీయ కోస్ట్ గార్డ్ దినోత్సవ




వేడుకల ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా మన దేశ నావికాదళ ఆఫీసర్ కర్రిరాజు ని ఘనంగా సత్కరించారు. ఈ సంధర్బంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా. అడ్డాల. సత్య నారాయణ మాట్లాడుతూ"సముద్ర భద్రతను చూసే సంస్థలను గౌరవించటానికి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 1 న ఇండియన్ కోస్ట్ గార్డ్ డే ని జరుపుకుంటారని. ఈ సంవత్సరం భారతదేశం 47 వ కోస్ట్ గార్డ్ దినోత్సవాన్ని జరుపుతున్నారని అన్నారు.నావికాదళ ఆఫీసర్ కర్రిరాజు మాట్లాడుతూ కోస్ట్ గార్డ్ యొక్క ప్రాథమిక బాధ్యతలలో ఆఫ్‌షోర్ భద్రత, సముద్ర భద్రత మరియు తీరప్రాంత భద్రత ఉన్నాయని అలాగే భారతదేశం యొక్క ప్రత్యేక ఆర్థిక మండలి రక్షణ కూడా ఉన్నాయని తెలిపారు. భారతదేశం యొక్క దేశీయ ఆర్థిక వ్యవస్థకు ఆటంకం కలిగించే సముద్రం ద్వారా జరిగే వస్తువుల అక్రమ రవాణాను నిరోధించడానికి భారతీయ కోస్ట్ గార్డ్ ఫిబ్రవరి 01, 1977న స్థాపించబడిందని తెలిపారు.ఆగష్టు 18, 1978న, ఫిబ్రవరి 1న జరుపుకోవడానికి పార్లమెంట్ అధికారికంగా ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఐసీజి ) దినోత్సవాన్ని స్థాపించిందని. ఆనాటి నుండి ఇండియన్ కోస్ట్ గార్డ్ వేలాది మంది ప్రాణాలను కాపాడిందని మరియు దుర్మార్గులను పట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమం లో అడబాల రత్న ప్రసాద్, రెడ్నం రాజా, ప్రసాద్ నాయుడు, నమశ్శివాయ, డా. శ్రీవల్లి, డా. ఏరూష, డా. మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని ఉర్దూ పాఠశాలలను
# తొలగించకండి

**ఆలూరు పిబ్రవరి 01 సూర్య న్యూస్ :** మండలంలోని ఉర్దూ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించకుండ పిల్లలు తక్కువ ఉన్నారనే సాకుతో ఉర్దూ మధ్యమం



పాఠశాలలను ఇతర మధ్యమ పాఠశాల లోకి కలిపి వేయడం సరైన పద్ధతి కాదని పాఠశాలలపై అధికారులు పర్యవేక్షణ చేయడం మానేసి ముస్లిం మైనారిటీలకు ఉర్దూ విద్యను అందని ద్రాక్షగా చేయడం కోసమే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అర్థమవుతుందన్నారు. వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని ఉర్దూ మధ్యమ పాఠశాలలను యధావిధిగా కొనసాగించాలని ఆలూరు మండల విద్యాధికారి చిరంజీవి రెడ్డి కి ముస్లిం మైనారిటీ పెద్దలు, ఉర్దూ పాఠశాల కమిటీ సభ్యులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## కదిరి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న
# జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్



**గోరంట్ల ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** కదిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని భారతీయ జనతా పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ కు ఆలయ కమిటీ చైర్మన్ తో పాటు అధికారులు సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల బిజెపి అధ్యక్షులు బోయ లక్ష్మీ నారాయణ,బొట్టు శ్రీనివాసులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం ప్రవేశపెట్టిన ఆర్థిక బడ్జెట్‌ను
# స్వాగతిస్తున్నాం

### ఎం ఎల్ సి జయ మంగళ వెంకటరమణ

**ఏలూరు /కైకలూరు బ్యూరో ఫిబ్రవరి 01 సూర్య న్యూస్ :** సంక్షేమం సంస్కరణలు సమపాళ్ళుగా, వికసిత్ భారత్ లక్ష్యంగా నేడు ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర



ప్రభుత్వం తరపున ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని తెలిపిన శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ. వ్యవసాయ, రైతాంగ, పారిశ్రామిక, సైన్స్, టెక్నాలజీ, ఔషద, విమానయాన, మౌలిక రంగాల్లో సమూల మార్పులు చేస్తూ పేదరికం తగ్గించే దిశగా, ప్రజల జీవన ప్రమాణాలు పెంచే దిశగా, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా బడ్జెట్ రూపొందించినందుకు, ఆదాయ పన్ను మినహాయింపు 12 లక్షలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయం మధ్యతరగతి ఉద్యోగులకు భారీ ఊరటగా నిలుస్తుందన్నారు. ఒకేసారి 5 లక్షల పన్ను మినహాయింపు చేస్తూ 7 లక్షల నుండి 12 లక్షలకు పెంచడం సాహసోపేతమైన నిర్ణయమనిఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి సహకారం అందించేలా కేంద్ర బడ్జెట్ ను ప్రభుత్వం ఏర్పడిన 7 నెలల కాలంలో రాష్ట్రంలో రూ.3 లక్షల కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించిన ఎన్ డి ఏ కేంద్ర ప్రభుత్వం ఈరోజు పార్లమెంట్ లో ప్రకటించిన 2025-2026 వార్షిక బడ్జెట్ లో మరిన్ని కేటాయింపులు చేస్తూ నిర్ణయం తీసుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా మానవతా సంస్థ విస్తరణ

**దేవరపల్లి ఫిబ్రవరి0 1 సూర్య న్యూస్ :** గోపాలపురం నియోజవర్గం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు క్యాంప్ కార్యాలయంలో దేవరపల్లి మండలం మానవత మాజీ



అధ్యక్షులు మరియు రాష్ట్ర మానవతా కన్వీనర్ బలుసు సత్యనారాయణ మర్యాదపూర్వకంగా మద్దిపాటి వెంకటరాజు ని కలిసినారు మరియు జనవరి 26 గణతంత్ర దినోత్సవం నాడు మానవత సంస్థ చేసిన విశిష్ట సేవలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశిష్ట సేవ ప్రశంస పత్రం అందించిన సందర్భంగా బలుసు సత్యనారాయణని శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు అభినందించినారు మరియు మానవత స్వచ్ఛంద సేవ సంస్థ కార్యక్రమంలో మరియు మానవత సమావేశానికి హాజరు అవుతానని తెలియజేసి నారు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మానవతా సంస్థ విస్తరించి నిర్వహిస్తున్న సేవలకు మానవత స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులను అభినందించినారు.

# కర్నూలును క్రీడాకేంద్రంగా తీర్చిదిద్దుతాం

### డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీని సందర్శించిన ఎంపీ బస్తిపాటి, శాప్ ఛైర్మన్ రవినాయుడు

### స్టేడియం అభివృద్ధికి శాప్ సహకరించాలి - ఎంపీ బస్తిపాటి,

### డీఎస్ఏ నిర్వహణ పట్ల శాప్ ఛైర్మన్ అసంతృప్తి...డీఎస్డీఓ పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన రవినాయుడు

### పనితీరు మార్చుకోవాలని హెచ్చరిక...కర్నూలులో అత్యుత్తమ క్రీడావసతులు -శాప్ ఛైర్మన్ రవినాయుడు

**కర్నూలు ఫిబ్రవరి01సూర్య న్యూస్** వెనుకబడిన కర్నూలు జిల్లాలో మెరుగైన క్రీడావసతులు ఏర్పాటు చేయడంతోపాటు కర్నూలు జిల్లాను క్రీడాకేంద్రంగా తీర్చిదిద్దుతామని కర్నూలు








ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడులు పేర్కొన్నారు. కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా కర్నూలు పార్లమెంటు సభ్యుడు బస్తిపాటి నాగరాజుతో కలిసి కర్నూలు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంను శాప్ ఛైర్మన్ రవినాయుడు శనివారం సందర్శించారు. తొలుత డీఎస్ఏ ముఖద్వారం వద్ద ఉన్న హాకీ క్రీడాకారుడు పద్మశ్రీ ధ్యాన్‌చంద్ విగ్రహానికి వారిరువురూ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఎస్ఏలోని అవుట్‌డోర్ స్టేడియంతోపాటు జిమ్నాస్టిక్స్ ట్రైనింగ్ ఇండోర్ హాలును సంయుక్తంగా పరిశీలించారు. డీఎస్ఏలో విధుల నిర్వహణ, అభివృద్ధి పనుల పురోగతి, పారిశుద్ధ్య నిర్వహణ, క్రీడావసతుల కల్పనపై డీఎస్ఏ అధికారులతో శాప్ ఛైర్మన్ ఆరా తీశారు. అస్తవ్యస్థంగా ఉన్న డీఎస్ఏ నిర్వహణ పట్ల శాప్ ఛైర్మన్ అసంతృప్తి చెందారు. ఇండోర్ స్టేడియంలో టాయిలెట్ల నిర్వహణ అధ్వానంగా ఉందని, పారిశుద్ధ్య నిర్వహణ పడకేసిందని అసహనం వ్యక్తం చేశారు. అలసత్వంగా వ్యవహరిస్తున్న కర్నూలు డీఎస్డీవో బి.భూపతిరావు, డీఎస్ఏ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో తొలుత ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడారు. గత ఐదేళ్ల లో క్రీడారంగం నిర్వీర్యమైందన్నారు. క్రీడలను పట్టించుకోకపోవడంతో ఈ ఐదేళ్లలో క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. వెనుకబడిన కర్నూలు జిల్లాలో క్రీడారంగాన్ని అభివృద్ధి చేసి క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. ముఖ్యంగా కర్నూలు డీఎస్ఏలోని స్టేడియాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్టేడియం అభివృద్ధికి శాప్ సహకరించాలని, కర్నూలులో క్రీడాభివృద్ధికి ఎంపీగా తన శాయశక్తుల కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కేంద్రం నుంచి తీసుకురావాల్సిన క్రీడానిధులను సమకూర్చేందుకు కృషి చేస్తానన్నారు. సమర్థవంతమైన వ్యక్తికి శాప్ ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పగించడం ఏపీ క్రీడాకారులకు వరమని, ఎవరూ పట్టించుకోని కర్నూలు స్టేడియంపై దృష్టి పెట్టడం శాప్ ఛైర్మన్ రవినాయుడికి క్రీడల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

**ఆదర్శవంతంగా కర్నూలు స్టేడియం.. శాప్ ఛైర్మన్ రవినాయుడు...** కర్నూలులో అత్యుత్తమ క్రీడావసతులను ఏర్పాటు చేసి కర్నూలు స్టేడియాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని శాప్ ఛైర్మన్ రవినాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ క్రీడాపోటీలు జరిగినా అక్కడ ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి క్రీడాకారులు ఉంటారన్నారు. కానీ క్రీడలకు పేరుగాంచిన కర్నూలులో క్రీడాకారులకు సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కర్నూలులో క్రీడల అభివృద్ధిపై మంత్రి టీజీ భరత్, ఎంపీ నాగరాజు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, వారిరువురి సహకారంతో ఆదర్శవంతంగా కర్నూలు స్టేడియాన్ని అభివృద్ధి చేస్తామని శాప్ ఛైర్మన్ హామీ ఇచ్చారు. కర్నూలు జిల్లాలో స్టేడియంల నిర్మాణాలకు జోహారపురం, వాటర్‌ఫాల్స్ వద్ద రెండు స్థలాలను గుర్తించామని, వాటికి సంబంధించి ప్రతిపాదనలు తయారుచేసి త్వరలోనే ఎంపీ, మంత్రుల సాయంతో అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ నియోజకవర్గంలోనూ అత్యుత్తమ క్రీడావసతులతో కేవీకేలు, మల్టీపర్పస్ స్టేడియాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వంలో ఆడుదాం ఆంధ్రా పేరుతో రూ.119 కోట్లు దుర్వినియోగం అయ్యాయని తెలిపారు. క్రీడాకారుల భవిష్యత్తే ప్రభుత్వానికి ముఖ్యమని, కర్నూలు క్రీడాకారులకు మెరుగ్కెన క్రీడాసదుపాయాలు కల్పించడమే లక్ష్యమన్నారు. కర్నూలు డీఎస్ఏ అభివృద్ధికి నిర్దిష్టమైన ప్రణాళికలతో డీపీఆర్‌లు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముందు పలువురు క్రీడాకారులు, క్రీడా సంఘాల నిర్వాహకులు, యువజన సంఘాల నాయకులు శాప్ ఛైర్మన్‌ను ఘనంగా సత్కరించారు. అలాగే పలువురు క్రీడాకారుల నుంచి శాప్ ఛైర్మన్ వినతులు స్వీకరించారు.

## విద్యుత్ శాఖ రూరల్ ఏఈ గా
# బాధ్యతలు చేపట్టిన రమేష్ రెడ్డి

**పులివెందుల ఫిబ్రవరి0 1 సూర్య న్యూస్:** విద్యుత్ శాఖ పులివెందుల మండల రూరల్ ఏఈ గా ఈకె.రమేష్ రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ముందు పని చేసిన ఏఈ మురళీ



అనంతపురం జిల్లా కు బదిలీపై వెళ్లారు. పులివెందుల టౌన్ ఏఈ గా పనిచేస్తున్న రమేష్ రెడ్డి ను మండల రూరల్ ఏఈ గా బదిలీ చేస్తూ జిల్లా ఎస్ఈ ఉత్తర్వులు జారీ చేయడంతో శనివారం రమేష్ రెడ్డిరూరల్ ఏఈ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని నాకు ఇచ్చిన బాధ్యతను చిత్త శుద్ధితో నిర్వహిస్తానని తెలిపారు. బాధ్యతలు తీసుకున్న రమేష్ రెడ్డికి విద్యుత్ శాఖ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ గురు మోహన్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ జగన్మోహన్ రెడ్డి, కాంట్రాక్టరు నాయుడు, కులశేఖర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చల్లా ఆధ్వర్యంలో అన్నదానం



**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** స్థానిక టిడిపి బీసీ నాయకులు, ప్రొద్దుటూరు కృష్ణలయ కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాత బస్టాండ్ వద్ద శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 1000 మందికి మంచి రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని ఆయన ప్రజలకు అందించారు.

## రాజుపాలెం నుండి రామవరం వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు పనులు
# పరిశీలించిన జ్యోతుల నవీన్

**కాకినాడ /కిర్లంపూడి బ్యూరో ఫిబ్రవరి 01సూర్య న్యూస్** కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామం నుండి జగ్గంపేట మండలం రామవరం గ్రామం వద్ద ఉన్న నేషనల్ హైవే ని కలుపుతూ 11 కిలోమీటర్లు 29 కోట్ల రూపాయలతో



డబల్ రోడ్డు నిర్మాణం పనులు శరవేగంగా సాగుతున్నాయి. శనివారం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ పనులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు దృఢంగా వెయ్యాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తామరాడ వద్ద పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ 20 లక్షల రూపాయలతో నిర్మాణం చేస్తున్న సిమెంట్ రోడ్లు పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, వీరం రెడ్డి కాశిబాబు, చదరం చంటిబాబు, అనుకూల శ్రీకాంత్, జ్యోతుల రాంబాబు, కాళ్ల వెంకటేష్, దేవరపల్లి మూర్తి, బస్వా చిన్నబాబు, గంధం ఈశ్వరరావు, గోడే దొరబాబు, గొల్లపల్లి సూరిబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కొత్తూరు సుబ్బరాయుని హుండీ లెక్కింపు

### 20.77 లక్షల ఆదాయం -ఆలయ ఈవో యం.రామక్రిష్ణ

**పాణ్యం ఫిబ్రవరి 01సూర్య న్యూస్** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు శనివారం నిర్వహించిన ముడుపులు, కానుకల హుండీ లెక్కింపు వల్ల 20 లక్షల 77 వేల 133 రూపాయలు నగదు, 945 గ్రాముల వెండి




ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. ఈ లెక్కింపు నంద్యాల మూల సాగరం సామూహ దేవస్థానముల కార్య నిర్వహణ అధికారి వి.గోపి పర్యవేక్షణలో నిర్వహించబడినది. అక్టోబర్ 29, 2024 నుండి నేటి వరకు ఈ ఆదాయము వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, భీరం శివరామిరెడ్డి, వీరయ్య స్వామి, బాణా శ్రీనివాసరెడ్డి, పురుషోత్తం రెడ్డి, పాణ్యం ఏఎస్ఐ రఫీ, పీసీ సూర్య కుమార్, శ్రీరామ సేవా సమితి అధ్యక్షురాలు సుహాసిని సభ్యులు, శ్రీ బాలాజీ సేవా ట్రస్ట్ సభ్యులు శివమ్మ సీతారామరెడ్డి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకారం అభినందనీయం

### బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం. శేఖర్

**గోరంట్ల ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** మధ్యతరగతి ప్రజలకు లక్షల కోట్ల పన్నుల భారం తగ్గించారు. ఇప్పుడు రూ. లక్ష ఆదాయం సంపాదించే వారికీ ఆదాయపు పన్ను లేదు. ఒక రూపాయి జాగ్రత్త చేసుకోవడం అంటే.. ఓ రూపాయి సంపాదించుకోవడమే అంటారు. ఇప్పుడు పన్ను భారం అంతా తీసివేయడం వల్ల ఒక్కో మధ్యతరగతి కుటుంబానికి ఏడాదికి రూ.50 నుంచి రూ.1.5 లక్షల వరకూ ఆదాయాన్ని కేంద్రం ప్రభుత్వం ఇచ్చినట్లే. ప్రధాని మోదీ గుండెల్లో ఎప్పుడూ మధ్యతరగతి వారు ఉంటారని బీజేపీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ తెలిపారు,ఆ విషయం మరోసారి ఈ బడ్జెట్‌తో నిరూపితమయిందన్నారు, ఎన్డీఏ పాలనలో ప్రజల ఆదాయం గణనీయంగా పెరిగిందన్నారు. దానికి తగ్గట్లుగానే పన్ను మినహాయింపులు ఇస్తూ.. ప్రజలు ఆర్థికంగా ఎదిగేలా చేయడానికి సంకల్పిచిన కేంద్రానికి ఈ సందర్భంగా మధ్యతరగతి ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు, దేశ పురోభివృద్ధికి ఉపయోగపడే బడ్జెట్ అని కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ సంతృప్తి వ్యక్తం చేసిందన్నారు, స్టాక్ మార్కెట్లన్నీ పాజిటివ్ గా తీసుకున్నాయి. ప్రాణాధర మందుల ధరలను తగ్గేలా నిర్ణయించడం ప్రభుత్వ



మానవతా దృక్పధానికి నిదర్శనమన్నారు,వ్యవసాయం సహా ప్రతి ఒక్క రంగానికి కేంద్రం పురోగమించడానికి అవసరమైన వనరులు సమకూర్చడం దగ్గర నుంచి పన్నుల భారం తగ్గించడం వరకూ ఎన్నో చర్యలు తీసుకున్నారు. పోలవరం ప్రాజెక్టు అదనపు సాయం చేయడానికి, సవరించిన అంచనాలను కేంద్రం ఆమోదించడం ఆంధ్రప్రదేశ్‌కు గొప్ప వరం. అన్ని కేంద్ర పథకాల్లోనూ ఏపీకి మంచి వాటా ఉంటుందన్నారు, అమరావతికి గత బడ్జెట్‌లో చేసిన సాయంతో రూ. 40 వేల కోట్లు పనులు ప్రారంభమవుతున్నాయి. వచ్చే నాలుగేళ్లలో హడ్ కో ప్రపంచబ్యాంక్ సహా వివిధ వర్గాల నుంచి నిధులు వస్తాయి. డబుల్ ఇంజిన్ పాలన ప్రయోజనాలను ఏపీ గరిష్టంగా పొందుతోందని, విమాన కనెక్టివిటీ లేని కొండ ప్రాంతాలు, ఈశాన్య ప్రాంతాల్లో ఉడాన్ పథకం కింద చిన్నచిన్న విమానాశ్రయాలు, హెలిప్యాడ్‌లు నిర్మించే పథకాన్ని బడ్జెట్‌లో ప్రతిపాదించారు. దీని వల్ల అరకు, పాడేరుకు విమాన కనెక్టివిటీ ఏర్పాటు చేసే అవకాశం ఏపీకి లభించబోతోందన్నారు, ఇంత అద్భుతమైన బడ్జెట్ ప్రకటించిన ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ కి, ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# సమాజ సేవలో మేము సైతం

**శ్రీ సరస్వతి విద్యానికేతన్ విద్యార్థుల దాతృత్వం**

**మీ కోసం మేమున్నాం టీంకు రూ.1,520లు అంజేత**

**చర్ల పిబ్రవరి 01 సూర్య న్యూస్** విద్యార్థులు వినూత్నమైన ఆలోచనతో మానవత్వాన్ని చాటుకున్నారు. మండల కేంద్రమైన చర్లలో నిస్సహాయక స్థితిలో ఉన్న నిరుపేదల ఆకలిని



తీర్చేందుకు వారు పోగు చేసుకున్న డబ్బులను తీసుకొచ్చి మీకోసం మేమున్నాం టీంకు అందజేశారు. మండల పరిధిలోని తేగడ గ్రామానికి చెందిన శ్రీ సరస్వతి విద్యానికేతన్ కు చెందిన విద్యార్థులు శనివారం మీ కోసం మేమున్నాం టీంకు వారు చేసే సేవా కార్యక్రమాల్లో తాము భాగస్వామ్యం అవుతామని వారు పోగు చేసుకున్న రూ. 1,520లను అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. చిన్న వయస్సు నుంచే విద్యార్థుల్లో మానవత్వాన్ని పెంపొందించాలనీ, పొరుగు వారికి తోచిన సాయమదించాలనే ఓ మహా సంకల్పానికి తెరలేపారు ఆ పాఠశాల చైర్మన్ లిఖిత. విద్యార్థినీ విద్యార్థులలో ఈ విషయం నాటుకుపోవాలనే ఉద్దేశంతో జనవరి ఒకటో తేదీన ఓ డొనేషన్ బాక్స్ ను పాఠశాలలో ఏర్పాటుచేసి, విద్యార్థులందరి చేత అందులో సేవింగ్స్ ను కూడబెట్టగా అవి మొత్తం రూ. 1,520లు జమా అయ్యాయని పేర్కొన్నారు. ఇందుకు స్పందించిన ఆ టీం నిర్వాహకులు లయన్ నీలి ప్రకాష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ చిన్నారుల్లో ఇలాంటి ఆలోచన వచ్చేందుకు సహకరించిన ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ సరస్వతి విద్యానికేతన్ తేగడ పాఠశాల తమ సొంత ఆలోచనలతో రూపొందించిన 2025 క్యాలెండర్ ను నీలి ప్రకాష్ ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ లో వినూత్న రీతిలో అవగాహన కల్పించే అంశాలు జోడించి విద్యార్థుల్లో జాగరూకత మేల్కొలిపే విధంగా ఉన్నాయని ఆయన అభినందించారు. వీరి క్రియేటివిటీకి తాము దాసోహం అయ్యామని, వీరి భవిష్యత్తులో వెలుగులు నిండాలని, వీరంతా తమ జీవితంలో శిఖరాగ్రాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## సియం ట్యాంక్ నుండి నీటిని విడుదల చేసిన
# ప్రాజెక్ట్ కమిటి చైర్మన్ కోట వీరబాబు

**జగ్గయ్యపేట ఎమ్మెల్యే తాయయ్య ని కలిసిన నీటి సంఘాల ప్రతినిధులు**

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెరువు మాదారం వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాలువ జోన్ 2



పరిధిలోని 16 మరియు 17 డివిఆర్ బ్రాంచ్ కెనాల్ కు నీటి విడుదలను పరిశీలించిన నాగార్జునసాగర్ లాల్ బహుదూర్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు నందిగామ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ రాటకొండ చంద్రశేఖర రావు జగ్గయ్యపేట డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఏలూరు గోపాలరావు, వైస్ చైర్మన్ మన్నే నారాయణరావు నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వరరావు జగ్గయ్యపేట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ రాథోడ్ జగ్గయ్యపేట సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబు జగ్గయ్యపేట అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపాల్ నాయక్ మరియు తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కమీటి చైర్మన్ కోట వీరబాబు మాట్లాడుతూ ఆంధ్ర ప్రాంతానికి రావలసిన సాగర్ జలాలను సకాలంలో విడుదల చేసి రైతులను అనుకోవాలని తెలంగాణ ప్రాంత ఎన్నస్పీ అధికారులను కోరడం జరిగింది. దీనిపై తెలంగాణా ప్రాంతానికి చెందిన చెర్వుమాధారం ట్యాంక్ పర్యవేక్షణ అధికారి నరేష్ సానుకూలంగా స్పందించారు. రాబోయే వారం రోజులు పాటు నిరంతరాయంగా సీఎం ట్యాంక్ నుండి నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చారు . ఆంధ్ర ప్రాంతంలోని రైతులు కూడా వారుబంధి పద్ధతిలో దిగవ రైతులకు సాగు నీరందించడానికి సహకరించాలని వారు కోరారు వారుబందీ పద్ధతిని సక్రమంగా అమలు చేసేందుకు తగూ చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. అనంతరం నీటి సంఘాల ప్రతినిధులతో కలిసి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ని కలసి నీటి విడుదలపై సమగ్ర సమాచారాన్ని అందించారు. అదేవిధంగా చెరువు మాదారం చెరువు నుండి తెలంగాణ ప్రాంతంలో జీరో నుండి ఒకటిన్నర కిలోమీటర్ వరకు కాలువకు లైనింగ్ దెబ్బతినడం జరిగిందని తక్షణమే తెలంగాణ అధికారులతో చర్చించి మరమ్మతులకు తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తాతయ్య కి సూచించారు.


## ఘనంగా శ్రీ మార్కండేయ
# జయంతి వేడుకలు

**మణుగూరు ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని పద్మశాలి భవనం నందు శనివారం శ్రీ మార్కండేయ మహర్షి జయంతి వేడుకలను మణుగూరు పద్మశాలి సంఘం



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి మణుగూరు మండల పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ సమ్మయ్య ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సమ్మయ్య మాట్లాడుతూ.. శ్రీ మార్కండేయ వంశంలో జన్మించడం మన పద్మశాలీల అదృష్టమని ఇలాంటి వంశంలో పుట్టినందుకు మనం ఎంతో గర్వంగా అదృష్టంగా భావించాలని అన్నారు. పద్మశాలీల ఐక్యత, వంశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోట శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మహేశ్వ రపు రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు ,ఉపాధ్యక్షులు అందే వెంకటేశ్వర్లు, కొరివి బసవయ్య, వెనకాల వెంకన్న, జాగరపు కనకయ్య, సిరిపురం కోటేశ్వరరావు, తాడి సత్యనారాయణ ,కొరివి రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర 2025 ప్రభాస్ డై హార్డ్ ఫ్యాన్స్ ధర్మవరం
# క్యాలెండర్ల విడుదల



**ధర్మవరం ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** ధర్మవరం పట్టణం టౌన్ పోలీస్ స్టేషన్ లో సిఐ నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యం లో నూతన సంవత్సర 2025 ప్రభాస్ డై హార్డ్ ఫ్యాన్స్ ధర్మవరం క్యాలెండర్లను విడుదల చేసారు. అధ్యక్షులు సుధాకర్, వినయ్, ఆశు,మోహన్,. తేజ, వంశీ, షాహిద్ మాట్లాడుతూ సి.ఐ నాగేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా క్యాలెండర్ ను విడుదల చేయటం చాల సంతోషంగా వుంది అని పేర్కొన్నారు

# కూటమి ప్రభుత్వ హామీని అమలు కోరుతూ భవన నిర్మాణ కార్మికుల ధర్నా

**సంక్షేమబోర్డు పథకాలు పునరుద్ధరించాలని డిమాండ్**

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంఘం సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల జిల్లా కమిటీ సభ్యులు కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రాన్ని కలెక్టర్ షాన్ మోహన్ కి అందించగా ఏప్రిల్ ఒకటి నుండి సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలును ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలియజేసారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, కార్యనిర్వాహక అధ్యక్షులు చెక్కల రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు దేగల సత్యనారాయణ, కార్పెంటర్ సంఘం జిల్లా నాయకులు వీరబాబు మాట్లాడుతూగత వైసిపి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు 2019 నుండి సంక్షేమ పథకాలు నిలుపుదల చేసి తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించి భవన నిర్మాణ కార్మికులతో ఓట్లెయించుకున్న కూటమి నాయకులు పవన్ కళ్యాణ్, చంద్రబాబులు అధికారంలోకి వచ్చి 8 నెలలు పూర్తిగావస్తున్నా కూటమి మేనిఫెస్టో హామీ మేరకు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించలేదని విమర్శించారు. ప్రభుత్వ ఖజానా నుండి



ఒక్క రూపాయి కూడా కార్మికులకు చెల్లించాల్సిన అవసరం లేదని 10 లక్షలు నిర్మాణ వ్యయం దాటిన భవనాల నుండి ప్రాజెక్టుల నుండి ఒక శాతం లేబర్ సెస్ పేరుతో వసూలు చేసిన రెండు వేల కోట్ల రూపాయలు సంక్షేమ బోర్డులో మూలుగుతున్నాయని పేర్కొన్నారు. మరోపక్క నిత్యం ప్రమాదాలలో మరియు అనారోగ్యాలతో చనిపోతున్న భవన నిర్మాణ కార్మికుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందని సంక్షేమ బోర్డులో మూలుగుతున్న నిధుల నుండి చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడానికి ఎనిమిది నెలల్లో ఒక్కరోజు కూడా సమయం లేకపోయిందా



అని కూటమి నాయకులను ప్రశ్నించారు. తక్షణం సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించి కార్మికులకు పెండింగ్లో ఉన్న క్లైములు పరిహారాలను చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సలహాదారు కరణం విశ్వనాథం, జిల్లా ఉపాధ్యక్షులు మేడిశెట్టి వెంకటరమణ, ప్రకృతి ఈశ్వరరావు, పప్పుల వీరబాబు, ఎం.సత్తిబాబు, నక్కా రాజారావు, గరగ సుబ్రమణ్యం, బేవర బంగారయ్య, షేక్ వలీబాబా, జి.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు నియోజకవర్గం సమస్యలపై
# దృష్టి సారించండి

**- జిల్లా తెదేపా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్**

**ఆలూరు నియోజకవర్గ సమస్యలపై తెదేపా రాష్ట్ర అధ్యక్షులు మరియు హెూం మంత్రిని కలిసిన బెంగళూరు కిషోర్**

**ఆలూరు రూరల్ ఫిబ్రవరి01 సూర్య న్యూస్:** నియోజకవర్గం లోని పలు మండలాల సమస్యలపై కర్నూలు జిల్లా తెదేపా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్ మంగళగిరిలోని





పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర తెదేపా అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ యాదవ్ మరియు రాష్ట్ర హెూం మంత్రి వంగల పూడి అనితను కలిసి నియోజకవర్గంలోని సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా శనివారం నియోజకవర్గం లోని సమస్యలపై తాము సంగ్రహించిన ఫోటో ఆల్బమ్ తో పాటు పలు విషయాలను వారితో చర్చించారు. ఇందులో భాగంగా ఆలూరు గ్రామపంచాయతీలో ఉన్న పలు సమస్యలు, కాలంలో తాగునీటి సమస్యలు మరియు పార్టీ పురోభివృద్ధి కోసం కార్యకర్తలు ఐక్యంగా ఏకీకృతం కావటం లాంటి విషయాలు మరియు ఇతర పార్టీ సంబంధిత విషయాలతో పాటు తాము సపోర్టు ఫర్ సొసైటీ సంస్థ ద్వారా ఆలూరు మండలంలో తాము చేస్తున్న, చేసిన హెల్త్ క్యాంపు ల గురించి వారితో మాట్లాడారు. ప్రస్తుతం ఆలూరు నియోజకవర్గంలో నిలకడగా నాయకులు లేకపోవడంతో తాలూకాలో పార్టీ పరిస్థితి కార్యకర్తలలో అగమ్య గోచరంగా ఉందని దీనిని ఓ గాడిలో పెట్టడం కోసం పార్టీ పెద్దలు కృషి చేయాలని బెంగళూరు కిషోర్ నాయకులకు తెలిపామన్నారు. ఇప్పటికైనా పార్టీ పెద్దలు కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం కోసం వెంటనే రంగంలోకి దిగాలని ఆయన సూచించానన్నారు. అందులోనూ నామినేటెడ్ పదవులను పార్టీ కోసం పని చేసిన వారికే కేటాయించాలని కోరినట్లు తెలిపారు.

# నన్ను రాజకీయాల్లోకి తీసుకొచ్చింది ఆ సెంటరే

**స్నేహితుల్లా నేను కూడా ఏదో ఒక ఉద్యోగం చేసే పరిస్థితి ఉండేదేమో**

**ఆర్ఎస్ఆర్ స్కూలు పూర్వవిద్యార్థుల సమావేశంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి**

**నెల్లూరు ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** నెల్లూరు ఆర్ఎస్ఆర్ మున్సిపల్ హైస్కూలు 1969–70 టెన్త్ బ్యాచ్ విద్యార్థులందరం ఒక చోట కలుసుకోవడం చాలా షంతోషం కలిగించింది.మా






క్లాస్ మేట్స్ లో కొందరు డాక్టర్లు, యూనివర్సిటీ డీన్లు, వ్యాపారులు, పారి శ్రామిక వేత్తలు, అడ్వకేట్లు ఉన్నారు. వీళ్లంతా రాజకీయాల్లోకి రాకుండా తమ తమ వృత్తుల్లో ప్రశాంతమైన జీవితం సాగిస్తున్నారు. అని సర్వేపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శనివారం నెల్లూరులోని నెల్లూరు క్లబ్ నందు ఆర్ ఏస్ ఆర్ పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. . అనంతరం ఆయన మాట్లాడుతూ నాలా నిత్య పోరాటాలు, ఆర్థిక సమస్యలు.. చివరకు శ్రీనివాస మహల్ ను అమ్మే పరిస్థితులు లేకుండా సంతోషంగా జీవిస్తుండటం ఆనందంగా ఉంది. మేము చదువుకునే రోజుల నుంచి మా శ్రీనివాస మహల్ రాజకీయాలకు కేంద్రంగా ఉండేది. ఆనం వాళ్లకు ఏసీ సెంటర్ అయితే, ఆనం వ్యతిరేక వర్గానికి కేరాఫ్ శ్రీనివాస మహల్ ,శ్రీనివాస మహల్ కేంద్రంగా ఉమ్మడి నెల్లూరుతో పాటు పాత నెల్లూరు జిల్లాలో భాగమైన దర్శి, పొదిలి, కనిగిరి తదితర ప్రాంతాల రాజకీయాలు జరిగేవి...ఎందరో రాజకీయ ప్రముఖులు అక్కడికి వచ్చేవారు అని తెలిపారు . అందరినీ చూస్తూ పెరిగి నేను చదువుకు దూరమై రాజకీయాల్లోకి వచ్చాను..లేదంటే నేను కూడా చదువుకుని ఏదో ఒక ఉద్యోగంలో స్థిరపడే పరిస్థితి ఉండేదేమో ఆర్ఎస్ఆర్ హైస్కూలు నాకు అనేక విషయాల్లో స్ఫూర్తి...అందులో భాగంగానే అల్లీపురం, నవలాకులతోటలో జెడ్పీ హైస్కూళ్ల నిర్మాణానికి మా తండ్రి సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరుతో స్థలాలిచ్చాం .ఆ రెండు హైస్కూల్స్ ఈ రోజు మేమిచ్చిన కోట్లాది రూపాయల విలువైన స్థలాల్లో కొనసాగుతుండటం చాలా తృప్తిగా ఉంది అని ఆయన తెలిపారు.

## సాలగ్రామ నారసింహునికి
# సాయంత్ర సూర్యహారతి

**జగ్గయ్యపేట ఫిబ్రవరి01 సూర్య న్యూస్ :** కృష్ణా నదీతీరంలోని వేదాద్రి గ్రామంలో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయం ప్రాంగణ




సమీపంలో శనివారం కృష్ణా నదిలో వేంచేసియున్న మూడు నామాలు ధరించిన సాలగ్రామ నరసింహస్వామిపై సూర్య భగవానుడు సాయంత్ర హారతి ఇస్తున్నట్లుగా కనువిందు చేసాడు.మూడు నామాలపై దేదీప్యమానంగా వెలుగుతున్న ముగ్ధ మనోహరదృశ్యాన్ని రావిరాల గ్రామ ఉపాధ్యాయుడు లక్ష్మణరావు తన సెల్ కెమెరాలో ఒడిసిపట్టాడు.ఈ అద్భుతదృశ్యం సాయం సంధ్యలో, చిరుగాలుల వీచే వేళలో శ్రీ సాలగ్రామ నరసింహస్వామి కృష్ణా నది అలల పై మంద్ర గతిలో సాగిపోతున్నట్లు నయనానందకరంగా ఉంది.

## పశ్చిమగోదావరి జిల్లా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను
# విజయవంతం చెయ్యాలి...చేద్దాం

MIA **చిర్రి బాలరాజు**


**పోలవరం ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** త్వరలో జరగబోయే ఉమ్మడి తూర్పు మరియు పశ్చిమగోదావరి జిల్లా గ్రాడ్యుయేట్ఎమ్మెల్సీ అభ్యర్థి పెరా బత్తుల. రాజశేఖర్ ని విజయానికి



పోలవరం నియోజకవర్గం కోయిలగూడెం మండల రోటరీ క్లబ్ లో ఏర్పాటుచేసిన అవగాహన సమావేశంలో NDA జిల్లా, నియోజవర్గ మండల కూటమి, బూత్ ఇన్చార్జ్ లకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే చిర్రి .బాలరాజు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ట్రై కార్ చైర్మన్ బోరగం.శ్రీనివాసరావు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు కాలువ ని పరిశీలించిన బడేటి చంటి, మేయర్ నూర్జహాన్


**ఏలూరు బ్యూరో ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** రానున్న వేసవిలో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు మంచినీటి ఎద్దడి లేకుండా ప్రణాళికాబద్ధంగా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ప్రజలు కార్పొరేషన్ అధికారులకు సహకరించి, నీటిని వృధా చేయకుండా, పొదుపుగా వాడుకోవాలని ఆయన హితవు పలికారు. ఏలూరు ఆశ్రం ఆస్పత్రి సమీపంలోని గోదావరి జలాల సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, మేయర్ షేక్ నూర్జహాన్, పెదబాబు, కార్పొరేషన్, ఇరిగేషన్, ఏపిఈపిడిసిఎల్ అధికారులు శనివారం పరిశీలించారు. కాల్వలు కట్టివేయడం, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో రెండున్నర మీటర్ల నీటి నిల్వలు తగ్గడంతో వేసవిని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలపై పరిశీలించేందుకు ఎమ్మెల్యే బడేటి చంటి అధికారులతో కలసి స్వయంగా పరిశీలించారు. అధికారులను అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. వేసవిలో మంచినీటి ఎద్దడిని నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వారితో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మీడియాతో మాట్లాడుతూ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్ఫర్ ను ఏర్పాటు చేసేందుకు వీలుగా విద్యుత్ అధికారులతో చర్చించినట్లు తెలిపారు. 45 రోజుల పాటు కాల్వలు మూసివేయడం వల్ల సమ్మర్ స్టోరేజ్



ట్యాంకులో రెండున్నర మీటర్ల నీటి నిల్వ తగ్గిందన్నారు. ప్రస్తుతం ఉన్న మోటార్లతో పాటు 50 హెచ్ పి మోటార్లను కొత్తగా మూడింటిని ఏర్పాటుచేస్తున్నట్లు పేర్కొన్నారు. గోదావరి కాల్వలో నాచు, తూడు అధికంగా ఉండడం వల్ల నీరు పంపింగ్ కష్టమవుతుందని గుర్తించామని, వీటిని తొలగించేందుకు 5 లక్షల రూపాయలు ఖర్చు చేయనున్నట్లు పేర్కొన్నారు. పది రోజుల పాటు నిరంతర పర్యవేక్షణతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పూర్తిస్థాయి నిల్వ సామర్థ్యంతో నింపేందుకు చర్యలు చేపడుతున్నామని వివరించారు.ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో 16 మీటర్ల నీటి నిల్వలు ఉండేవని, అయితే కాల్వలు కట్టివేయడం వల్ల 13 మీటర్లకు ఈ స్థాయి పడిపోయిందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గోదావరి జలాలను రానున్న 10 రోజుల్లో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు లో నిల్వ చేసి, రానున్న వేసవిలో నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా చూస్తామన్నారు. ప్రజలు కూడా నీటిని వృధా లేకుండా పొదుపుగా వాడుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ సురేంద్రబాబు, గోదావరి కెనాల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఏపిఈపిడిసిఎల్ డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఎల్ బి శ్రీనివాసరావు,ఎస్ఎంఆర్ పెదబాబు, పలువురు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం బీహార్ కు
# ఇచ్చిన ప్రాధాన్యత..ఎపి కి ఇవ్వలేదు

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వంలో బీహార్ పార్టీలు వలె కీలక భాగస్వామ్యంగా ఎపి పార్టీలు వున్నప్పటి కీ 2025-26 వార్షిక బడ్జెట్ లో బీహార్ కు దక్కిన ప్రాధాన్యత ఆంధ్రప్రదేశ్ కి లేకపోవడం కొత్త ప్రాజెక్టులు లభించక పోవడం దురదృష్టకరం గా వుందని పౌరసంక్షేమ సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు పేర్కొన్నారు. జి ఎస్ టి భారాలు తగ్గించలేదు బడ్జెట్ భారం సాధారణ మధ్యతరగతి పైనే వుంది పెరిగిన ధరలతో ఆదాయపు పన్ను విషయంలో 12లక్షల లోపు వారికి మినహాయింపు చూపినా మధ్య తరగతి వారందరికీ కలిసి వచ్చే అవకాశం కాదన్నారు.



సిమెంట్,ఐరన్,పెట్రోల్, డీజిల్,వంటనూనె, వంటగ్యాస్,రైతు వ్యవసాయ పరికరాల వంటి వాటిపై జి ఎస్ టి భారాలు తగ్గించే సంస్కరణలు కరువవ్వడం వలన సామాన్యులకు మధ్యతరగతికి నిత్య భారాలు తగ్గే అవకాశం కల్పించలేదన్నారు. కాకినాడ జిల్లా ప్రాజెక్టులూ గట్టెక్కలేదు కాకినాడ పితాపురం రైల్వే మెయిన్ లైన్ విమానాశ్రయం స్మార్ట్ సిటీ స్కీం పొడిగింపు భరోసా లేకపోవడం వలన జిల్లా ప్రజలనూ నిరుత్సాహపర్చింది.

## మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలను
# వినియోగించండి

**సచివాలయ సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

**నంద్యాల ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** మనమిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలను అందించేందుకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.



శనివారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అర్బన్ సచివాలయ సిబ్బందితో కలెక్టర్ సమీక్షించారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, డిఎల్డిఓ శివారెడ్డి, పరిశ్రమల జిల్లా మేనేజర్ జవహర్ బాబు తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలు అందించేందుకు మనమిత్ర పేరుతో ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిందని ఇందుకోసం 9552300009 మొబైల్ నెంబర్ వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను అందించేందుకు సిద్ధం కావాలని తెలిపారు. తొలి దశలో 161 ప్రభుత్వ సేవలను అందించనుందని భవిష్యత్తులో 500 రకాల సర్వీసులకు పొడిగిస్తోందని వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవల వినియోగంపై పూర్తిస్థాయి అవగాహన పొంది అమలు చేయాలన్నారు. ప్రస్తుతం దేవాదాయ, పిజిఆర్ఎస్, ఏపీఎస్ఆర్టీసీ, ఎనర్జీ సర్వీసెస్, మునిసిపల్, రెవెన్యూ, ఆరోగ్య, పోలీస్ శాఖలకు సంబంధించిన సేవలను ప్రారంభించారని వాట్సాప్ ద్వారానే సర్వీసులను అందించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో తొమ్మిది రకాల సర్వేలను సచివాలయ సిబ్బంది చేస్తున్న నేపథ్యంలో డేటా బేస్ పక్కాగా ఉంటే పాలన సంస్కరణలకు ఉపయోగపడుతుందని తప్పుడు డేటాను నమోదు చేయడం వల్ల సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఎంఎస్ఎంఇ యూనిట్ల సర్వేలకు సంబంధించి పట్టణ ప్రాంతాలలో 30 వేల యూనిట్లు పెండింగ్ లో ఉన్నాయని త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పూర్తిచేసిన ఎంఎస్ఎంఈ సర్వే యూనిట్లలో 7,285 యూనిట్లు వినియోగంలో లేనట్లు నివేదించారని మరోసారి సరిచూసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఎంఎస్ఎంఈ సర్వే యూనిట్ల అన్నిటిని కూడా ఉద్యమ రిజిస్ట్రేషన్ చేయించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. విద్యుత్ కమర్షియల్ కనెక్షన్ ఉన్న ప్రతి సంస్థను కూడా ఎంఎస్ఎంఇ యూనిట్ గా పరిగణించి సర్వే నిర్వహించాలన్నారు. పెండింగ్ లో ఉన్న హౌస్ హోల్డ్ డేటాను క్యాప్చరింగ్ చేసి జియో కోఆర్డినేట్ చేయాలన్నారు. మిస్సింగ్ ఎంప్లాయిస్ హౌస్ హోల్డ్ డేటాను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక పరస్పర వ్యవసాయ సంఘాల లబ్ధిదారుల ఈ కేవైసీ ని కూడా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## ప్రజలను మభ్యపెట్టి కూటమి
# అధికారంలోకి వచ్చింది

**ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీ దే గెలుపు**

**రాజ్యసభ సభ్యుడు వైవి సుబ్బారెడ్డి**

**పులివెందుల ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** ప్రజలను మభ్యపెట్టి కూటమి అధికారంలోకి వచ్చిందని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీ గెలుపు తథ్యమని, కష్టాలలో ఉన్న ప్రజలకు అండగా ఉంటామని, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసే వరకు పోరాటం చేస్తామని రాజ్యసభ సభ్యుడు, మాజీ టీటీడీ చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి అన్నారు.




శనివారం పులివెందులలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో సంపద సృష్టిస్తామని మోసపూరిత హామీలను ఇచ్చి కూటమి పార్టీలు అధికారంలోకి రావడం జరిగిందని అన్నారు. ఇప్పుడిప్పుడే ప్రజలు గమనిస్తున్నారని ప్రజల పక్షాన వైసీపీ పోరాటాలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా విద్యుత్ ఛార్జీలపై రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేయడం జరిగిందని, ఈనెల 5వ తేదీన విద్యార్థుల ఫీజు సంబంధించి ధర్నాలు చేసేందుకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. గతంలో బాదుడే బాదుడు అనే కార్యక్రమం చేపట్టి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక అన్ని బాదుడు కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో గిరిజన గ్రామాలలో దాదాపు 2000 దేవాలయాలను నిర్మించడం జరిగిందని, సామాన్యులకు శీఘ్ర దర్శనాన్ని కల్పించిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైసీపీ పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, రాగిమాని పల్లి సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**వైయస్ అభిషేక్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ ..** గత నెల అనారోగ్యంతో మృతి చెందిన వైయస్ అభిషేక్ రెడ్డి కుటుంబ సభ్యులను వైవి సుబ్బారెడ్డి పరామర్శించారు. శనివారం పట్టణంలోని వైయస్ అభిషేక్ నివాసానికి వెళ్లి ఆయన తండ్రి వైఎస్ మధుసూదన్ రెడ్డి, తాత ప్రకాష్ రెడ్డి లను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ అభిషేక్ రెడ్డి పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని వైయస్ జగన్, అవినాష్ రెడ్డిల విజయానికి ఎంతో తోడ్పడ్డారన్నారు.

# ధర్మ రక్షణ దేశ రక్షణ కోసం కాశీకి మహా పాదయాత్ర

**పాదయాత్ర మార్గదర్శి ఎంవీ శేషయ్య స్వామి**

**పులివెందుల ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** ధర్మ రక్షణ ,దేశ రక్షణ, మానవాళి సంరక్షణ, సర్వేజనా సుఖినోభవంతు అన్న నినాదంతో కాశీకి మహా పాదయాత్ర ప్రారంభించినట్లు పాదయాత్ర మార్గదర్శకులు మదూరు వెంకట శేషయ్య స్వామి (ఎన్ వి శేషయ్య స్వామి) పేర్కొన్నారు. పులివెందుల శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఉదయం కాశీ మహా పాదయాత్ర బృంద సభ్యులు పూజలు నిర్వహించారు. అనంతరం యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మహా పాదయాత్ర పథ నిర్దేశకులు మదూరు వెంకట శేషయ్య స్వామి మాట్లాడుతూ సకల మానవాళి శాంతితో జీవనం సాగించాలని, హిందూ ధర్మాన్ని సంరక్షించాలని ,ధర్మ ప్రచారమే ధ్యేయంగా దేశ రక్షణకు తోడ్పాటు అందించేందుకు స్ఫూర్తిగా నిలిచేందుకు ఈ పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో ఎందరో మహానుభావులు జగద్గురు శంకరాచార్యులు, స్వామి వివేకానంద ఇతర మహనీయులు చేపట్టిన పాదయాత్రను స్ఫూర్తిగా తీసుకొని కాశీ విశ్వేశ్వరుని సన్నిధికి ఈ పాదయాత్రను చేపట్టినట్లు వెల్లడించారు. ఈ పాదయాత్ర ద్వారా ధర్మరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని ప్రచారం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. తనతో పాటు పాదయాత్రలో పాల్గొంటున్న వారు కూడా ధర్మ పరిరక్షణ కోసం పాటుపడే వారేనని వివరించారు. పులివెందుల నుంచి కాశీ మహా



పాదయాత్ర ప్రారంభించిన పాదయాత్ర బృందం మొదటి రోజు బలపనూరు, అంకాలమ్మ గూడూరు, కసనూరు సింహాద్రిపురం, లావనూరు, కొండాపురం వరకు తమ పాదయాత్రను కొనసాగించారు.కాశీ మహా పాదయాత్ర బృందానికి పలువురు తమ సంఘీభావం తెలియజేశారు. పులివెందులకు చెందిన శ్రీ వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమ నిర్వాహకులు ఆనిమేల రామ్మోహన్ ,దీనబంధు ట్రస్ట్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు, సీనియర్ జర్నలిస్ట్ అల్లం రంగనాయకులు, డిప్యూటీ సర్వేయర్ ఆఫీసర్ నాగరాజు, ఆర్ఎస్ఎస్ ప్రముఖ సర్వేశ్వర్ రెడ్డి, తుంగభద్ర హెచ్ ఎల్ సి కెనాల్ ప్రాజెక్ట్ అధ్యక్షులు జోగి రెడ్డి, లింగాలకు చెందిన డ్రిప్ కంపెనీ యజమాని కేశం రెడ్డి నాగ కృష్ణారెడ్డి, తదితరులు పాదయాత్రలో పాల్గొని సంఘీభావాన్ని ప్రకటించారు. కసనూరులో పాదయాత్ర బృంద సభ్యులు శివయ్య గారి సాంబశివారెడ్డి పాదయాత్ర బృందానికి గ్రామస్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.కాశి మహా పాదయాత్రలో పులివెందులకు చెందిన రిటైర్డ్ హిందీ ఉపాధ్యాయులు ఇరగం రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, కసునూరు చెందిన శివయ్య గారి సాంబశివారెడ్డి, ఎర్రగుంట్ల కు చెందిన వడునూరు రవికుమార్ రెడ్డి, తొండూరు మండలం మదూరుకు చెందిన గొల్లపల్లి శ్రీనివాసులు ,ఎల్లనూరు మండలం పాత పల్లెకు చెందిన మిద్దె నారాయణరెడ్డి, తొండూరు మండలం తోడేవారిపల్లెకు చెందిన మోపురి శ్రీకాంత్, అంకాలమ్మ గూడూరు కి చెందిన నిత్యానంద రెడ్డి పలువురు భక్తులు పాల్గొన్నారు. నిత్యానంద రెడ్డి అప్పటికప్పుడు పాదయాత్ర బృందాన్ని చూసి స్వచ్ఛందంగా వారి వెంట చెప్పులు లేకుండా పాదయాత్రలో పాల్గొనటానికి ముందుకు రావడం విశేషం.కాశీ మహా పాదయాత్రకు ఆయా గ్రామాలలో ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతున్నారు. పాదయాత్ర బృంద సభ్యులకు పళ్ళు పలహారాలు ,ఆతిథ్యాన్ని అందజేస్తున్నారు.

## కేంద్ర బడ్జెట్ లో కడప ఉక్కుకు నిధులు
# కేటాయించకపోవడం దారుణం : డివైఎఫ్ఐ

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కడప ఉక్కు కు నిధులు కేటాయించకపోవడంతో కడప ఉక్కు పై కేంద్రానికి వున్న



చిత్తశుద్ధి అర్థం అవుతుందని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం డేవిడ్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు విభజన హామీలలో హామీ అయిన కడప ఉక్కు గడిచిన ఇన్ని సంవత్సరాలలో బడ్జెట్ లలో నిధులు కేటాయించలేదని కనీసం ఈ సారి అయినా కేంద్ర బడ్జెట్ లో కడప ఉక్కు కు నిధులు ఇస్తారేమో నని రాష్ట్ర ప్రజానీకం,అలాగే రాయలసీమ,కడప జిల్లా ప్రజానీకం ఆశగా ఎదురుచూసే వారికి కేంద్రం మరోమారు మొండిచేయి చూపించింది అన్నారు.రాయలసీమ ప్రాంతానికి సంజీవని అయిన కడప ఉక్కు పై కేంద్రం వివక్షత చూపడం దారుణం అన్నారు.ఇటు రాష్ట్రంలోని అధికార,ప్రతిపక్ష పార్టీల ఎంపీలు సైతం కడప ఉక్కు కు అన్యాయం జరుగుతూ వుంటే మాట్లాడకపోవడం దారుణంగా వుంది అన్నారు.ఇక్కడి ప్రాంత నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక వలసలు పోతున్నరని అన్నారు.కేవలం కడప ఉక్కు ఒక ఎన్నికల స్టంట్ లాగా మిగిలిపోతుందని ఎన్నికలు వచ్చినప్పుడే కడప ఉక్కు గురించి మాట్లాడుతారు కానీ తర్వాత మరిచిపోతారు అనడానికి ఇదే నిదర్శనం అన్నారు.రాష్ట్ర ఎంపీ లకు అధికార,ప్రతిపక్షాల పార్టీలకు చిత్తశుద్ధి వుంటే పార్లమెంటు సమావేశాలలో కడప ఉక్కు కు నిధులు రాబట్టాలని అన్నారు.

# అరకొర జీతం సుదూర ప్రాంతాలకు బదిలీ


**అధికారుల తీరుపై మండిపడుతున్న ఔట్సోర్సింగ్ సిబ్బంది**

**పులివెందుల ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** పులివెందుల పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందిని అకారణంగా కడపకు బదిలీ చేసి అధికారులు వేధిస్తున్నారంటూ బాధితులు వాపో యారు. వివరాల్లోకి వెళ్తే మార్కెట్ యార్డ్ లో ఔట్సోర్సింగ్ ఉద్యోగం చేస్తున్న అజహార్, మహేష్, ఆసిఫ్ అనే ముగ్గురు సిబ్బందిని కడపకు బదిలీ చేసి రిపోర్ట్ చేసుకోమంటున్నారని తెలిపారు. గతంలో మార్కెట్ యార్డ్ సిబ్బందిని బదిలీ చేసిన దాఖలాలు లేవని మాకిచ్చే 13వేల రూపాయల అరకొర జీతంతో భార్యాబిడ్డలతో అద్దె ఇళ్లలో సంసారాన్ని నెట్టుకొస్తున్నామని ఉన్నఫలంగా కడపకు బదిలీ చేస్తే రానుపోను చార్జీలకే ప్రతిరోజు 300 చొప్పున నెలకు 9000 రూపాయలు ఖర్చు అవుతాయని ఇక ఇంటిబాడుగ 3000 పోతే భార్య పిల్లలను పస్తులు ఉంచాల్సి వస్తుందని,ఈ విధంగా వేధింపులకు గురిచేయడం సబబు కాదని ఉన్నతాధికారులు స్పందించి తమ బదిలీలను ఆపాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో లబ్ధిదారులకు
# సామాజిక భద్రత

**హొళగుంద ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న



ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో పింఛనుదారులకు సామాజిక భద్రత కల్పిస్తోందని తెదేపా సీనియర్ నాయకులు చిన్నహ్యేట శేషగిరి అన్నారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రజాప్రగతి మరియు సంక్షేమంలో ప్రథమ స్థానంలో దూసుకుపోతున్న కూటమి ప్రభుత్వం విప్లవాత్మకంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పేరిట ఏ రాష్ట్రంలో కూడా అందించని కనివిని ఎరుగని స్థాయిలో వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలకు రూ.4000/-, కిడ్నీ తదితర దీర్ఘ కాలిక వ్యాధి బాధితులకు రూ.6000/- లేదా రూ.10 నుండి 15వేల రూపాయలను అందించి లబ్ధిదారులకు స్వంతంగా చేయూతనందించిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కూటమి ప్రభుత్వమేనని అన్నారు. అంతేకాకుండా సుదీర్ఘ అనుభవంతో సువర్ణపాలనకు అడుగులు కూడా వేస్తున్నదని ఏ ఒక్కరూ కూడా అధైర్య పడరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఖాదర్బాషా, కే.మల్లికార్జున ఇప్పే లక్ష్మన్న ,సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రజల ప్రభుత్వం

**తెదేపా ఆలూరు ఇంచార్జి వీర భద్ర గౌడ్**

**ఆలూరు ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పేద ప్రజల పింఛన్లు పంపిణీ కార్యక్రమం ఉదయం 8 గంటలకు శనివారం మనేకుర్తి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆలూరు ఇన్చార్జి వీరభద్ర గౌడ్ లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేశారు. అయన మాట్లాడతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లలో ఈ



రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పుల ఉబినుంచి రాష్ట్రాన్ని ధనిక రాష్టంగా మార్చడానికి రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని త్వరలోనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని ప్రతిపక్షాలు సూపర్ పదకలపై అపద్దపు ప్రచారాలు చేస్తున్నారని దీన్ని ప్రజలు నమ్మవద్దని వీరభద్ర గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హనుమంతమ్మ మండల కన్వీనర్ అశోక్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, గోనేహాల్ రమేష్, కేశన్న, వన్నూర్ వలి,నాగరాజు సచివాలయం సిబ్బంది పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేములపాడు గ్రామంలో శ్రీ కాశీ భవాని శంకర స్వామి విగ్రహ ప్రతిష్ట

**యాడికి ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** మండలంలోని వేములపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయం ప్రారంభోత్సవం మూడో తేదీ సోమవారం ఉంటుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ కాశీ భవాని



శంకర స్వామి సంరక్షణ, శ్రీ మహాగణపతి ,భవాని, సుబ్రమణ్య, వీరభద్ర, తేళ్ళభైరవ నాగత్రయ, నవగ్రహ, నందీశ్వర, ధ్వజస్తంభ కలశ స్థాపన (శిఖర) ప్రతిష్ట మహోత్సవం జరుగుతుందని తెలిపారు. ప్రతిష్ట కార్యక్రమం వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరుకావాలని ఆలయ కమిటీ వారు కోరడం జరిగింది. సోమవారం ప్రతిష్ట అనంతరం విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

# లక్ష డప్పులు వెయి గొంతులు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**కావలి ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** కావలి పట్టణం మెయిన్ రోడ్ నందు గల భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు సెంటర్ నందు కావలి పట్టణ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చేవూరు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 7 తారీఖున హైదరాబాద్లో జరుగు లక్ష డప్పులు వెయ్యి గొంతులు అతిపెద్ద సాంస్కృతిక ఉద్యమానికి సంబంధించి వాల్ పోస్టర్ ఎంఎస్పి జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ ఎంఇఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు మాదిగ ఆవిష్కరించడం జరిగినది. మరియు మందకృష్ణ మాది కి పద్మశ్రీ అవార్డు రావడం ఎమ్మార్పీఎస్ డప్పు వాయిద్యాలతో వారి ఆనందాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ లక్ష డప్పులు వెయి గొంతులు కార్యక్రమానికి కావలి నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ



వర్గీకరణ పట్ల జాప్యం చేస్తున్న రు అని తెలంగాణ ప్రభుత్వం మెడలోంచి ఎస్సీ వర్గీకరణ సాధించుకునే దిశగా జాతి అడుగులు వేయాలని కోరారు. ముందుగా డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కావలి ఇంచార్జ్ గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, ఏంఎస్పి జిల్లా అధ్యక్షులు పందిటీ అంబేద్కర్ మాదిగ, పాల్గొనగా ఏంఈ ఫ్ జిల్లా అధ్యక్షులు కొప్పర్తి కొండయ్య మాదిగ, మరియు ఏంఎస్పి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గ్యార జానకి మాల, నియోజకవర్గ అధ్యక్షులు అక్కిలి గుంట యేసు మాదిగ, కావలి నియోజకవర్గ ఉపాధ్యక్షులు కత్తి శివయ్య మాదిగ,దగదర్తి మండల ఇన్చార్జ్ కావలి శీను మాదిగ,బోగోలు ఇంచార్జ్ జయరాజు మాదిగ,ఏంఎస్పి అల్లూరు పట్టణ అధ్యక్షులు నర్సిగుంట కోటయ్య, స్థానిక అరుంధతి పాలెం గ్రామ ప్రజ లు నాయకులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## పక్కా గృహాలు కట్టుకునేందుకు...

# పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వండి

**నెల్లూరు ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** నెల్లూరు రూరల్ కాన్స్టెన్సీ గత కొన్ని సంవత్సరాలుగా ఒకటవ డివిజన్ పరిధిలోని దొరతోపు గిరిజన కాలనీ అలాగే 12వ





డివిజన్ పరిధిలోని మంగళ దిబ్బ గిరిజన కాలనీలో జత కొన్ని సంవత్సరాల నుండి దాదాపు 314 పూరి గుడిసెలు సర్వేనెంబర్ 242 సర్వే నెంబర్ 100 పెన్నా నది పోరంబోకు దొంగ పోరంబోకులలో నివాసముంటున్న గిరిజనలందరూ నిత్యం పట్టణంలో పాచి పనులు చేసుకుంటూ పెన్నా అనేది చేపల వేటి ప్రధాన వృత్తిగా మరియు వ్యవసాయ కూలీలుగా జీవిస్తున్నారు అని తెలిపారు. అయితే అప్పటి నుంచి ఇప్పటివరకు వారందరికీ పక్కా గృహాలు కట్టుకునేందుకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వక అలానే విద్యుత్ సౌకర్యం కూడా కల్పించలేదు అదే సర్వ్ నెంబర్సు లలో ఓ సి క్యాస్ట్ వాళ్ళు గట్టి ఇండ్లు కట్టుకొని ఉంట్టే వారికి మాత్రం పట్టాలు ఇచ్చారు. ఇదేమని రెవెన్యూ సిబ్బంది నీ అడిగితే పొంతన లేని సమాధానం చెబుతున్నారు అందుకని శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె రామకృష్ణ విశాలన్ని తెలపగా ఆయన పై రెండు ప్రాంతాలను సందర్శించి మాట్లడుతూ ఇది చాల అన్యాయమని ఈ విషయాన్ని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అవసర మైతే ముక్య మంత్రి దృష్టికైన తీసికెళ్ళి తీసికెళ్ళి పరిస్క రించేదుకు నా వంతుకృషి చేస్తానని హామీ ఇచ్చారు అనంతరం సభా అద్యక్షులు నెల్లూరు సిపిఐ నగర కార్యదర్శి అరిగేల నాగేంద్ర సాయి మాట్లడుతూ పేదల ప్రజలకు పేద ప్రజలకు క కనీస అవసరాలు కూడా తీర్చ లేనందున గృహాలలోకి ఎవరు రావడం లేదని అన్నారు అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రమణయ్య మాట్లడుతూ పేదప్రజలు ఐకమత్యం తోనే తమ సమస్యలు సి పి ఐ పార్టీసయహాము ఎప్పుడు ఉంటుందన్నారు అంతరం సీపీఐ పార్టీ జిల్లా సమితి కార్య దర్శి దామ వెంకయ్య మాట్లడుతూ గిరిజనులు సమస్యలు పట్ల సీపీఐ పార్టీ పోరాటం చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమం గిరిజనులు సంక్షేమం సంఘం జిల్లా చైర్మన్ బి ఎల్ శేఖర్, అధ్యక్షురాలు లక్ష్మీ ఏఐఎఫ్ఐ జిల్లా సెక్రటరీ మున్న, ఏఐటియుసి నాయకులకు, మహిళా సంఘం నాయకులు, ప్రజా నాట్య మండలి నాయకులూ విజయ్ కుమార్, సి పి ఐ పార్టీ సీనియర్ నాయకులు రామరాజు మరియు కొంత మంది గిరిజన గిరిజన సంఘాల నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల సందర్భంగా

# పట్టు వస్త్రాల సమర్పణ

### తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి

**తాడిపత్రి ఫిబ్రవరి 0 1 సూర్య న్యూస్** నియోజకవర్గంలోని పెద్దపప్పూరు మండలంలోని శ్రీ అశ్వర్థ నారాయణస్వామి శ్రీ చక్ర భీమలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా





జేసీ ప్రభాకర్ రెడ్డి దంపతులు శనివారం స్వామివార్లకు పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. ఆలయంలో శ్రీ అశ్వర్థ నారాయణస్వామి, శ్రీ చక్ర భీమ లింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. దక్షిణం నుంచి ఉత్తరం వైపు ప్రవహించే పెన్నా నది ఒడ్డున వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన అశ్వర్థ ఆలయంలో మాఘమాసం బ్రహ్మోత్సవాలను పురస్కరించు కొని జేసీ ప్రభాకర్ రెడ్డి భక్తులకు ఎన్నడూ లేని విధంగా ఆహ్లాదాన్ని ఆనందాన్ని కల్పించేందుకు సాంస్కృతి కార్యక్రమాలు ప్రతి శనివారం నాలుగు వారాలపాటు నిర్వహించనున్నారు. ఈ బ్రహ్మ ఉత్సవాలకు తాడపత్రి నియోజకవర్గమే కాక ఇతర జిల్లాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు విచ్చేస్తారు. అక్కడకు విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పలువురు భక్తులు అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు.

## జగ్గయ్యపేట స్మైలీ హాస్పిటల్ లో

# అడ్మిట్ అయ్యే ముందు ఆలోచించండి

బాధితురాలు నాగమణి

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** : జిల్లాలోని జగ్గయ్యపేట పరిసర ప్రాంతాల వారు ఆరోగ్య సమస్యలు వస్తె స్మైలీ హాస్పిటల్ లో అడ్మిట్ కావద్దని తక్కెళ్ళపాడు కు



చెందిన బాధితురాలు నాగమణి తెలియజేస్తున్నారు. స్మైలీ హాస్పిటల్స్ లో జరిగే విషయాలు చాలా భయంకరంగా ఉంటాయని బాధితులు చెబుతున్నారు. పైకి కనిపించేంత అందమైనది కాదు మేనేజ్మెంట్ పెట్టె టార్గెట్స్ రీచ్ కావడానికి అందులో పనిచేసే డాక్టర్లు నానా అబద్ధాలు అడాల్సి వస్తుంది. డాక్టర్స్ అంటే మనందరికీ దేవుళ్ళు అనే అభిప్రాయం ఉంటుంది. అది 70 శాతం అబద్దం 30 శాతమే నిజం. తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన ఓ దళిత కుటుంబానికి చెందిన నాగమణి వైద్యం విషయంలో స్మైలీ హాస్పిటల్ కు చెందిన ఎన్నో నిజాలు బయటపడ్డాయి. మరి బయటపడనివి ఇంకెన్నో ఉన్నాయి. రోగం కారణంగా నెలల తరబడి అది చేసి ఇదీ చేసి హాస్పిటల్లో శరీరాన్ని సర్వ నాశనం చేస్తారు. ఇది జరిగింది. తమను బాగా చూసుకుంటారని, ఏమీ కాదని, ఇంత పెద్ద హాస్పిటల్ ఇంత చక్కటి వైద్యులు ఉన్నారు కదా అని అనుకుంటారు పేరు, డబ్బు ఉన్నవారు. కానీ స్మైలీ హాస్పిటల్ విషయంలో అవన్నీ నేతి బీరకాయలో నెయ్యి లాంటివేనని క్రమంగా బుజువవుతున్నాయి.

# అంతా..వాళ్లిష్టం..!

### అనధికారిక గ్యాస్ సిలిండర్లు వినియోగం....ప్రధాన రహదారిని మూసేసి వ్యాపారం

### రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి క్యాంటీన్ నిర్వాకం

**రాజమహేంద్రవరం(సిటీ) ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** వంట గ్యాస్ కు సంబంధించి ప్రభుత్వాలు రోజూ యుద్ధాలు చేస్తున్నాయి. ఒకప్పుడు సబ్సిడీలో లభించే గ్యాస్ సిలిండర్లు నేడు పూర్తి స్థాయి ఛార్జీలు వసూలు చేస్తున్నాయి. అంతే కాదు వ్యాపార సంస్థలకు ప్రత్యేకంగా గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వం అందజేస్తుంది. వాటి ధర కూడా ఎక్కువే. ఏపీలో తెల్ల రేషన్ కార్డులు ఉన్నవారికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ప్రభుత్వం అందించే పనిలో ఉంది. కానీ ఈ ఉచితం వెనుక పెద్ద గోల్ మాల్ దాగి ఉంది. వ్యాపార సంస్థలకు ప్రత్యేకంగా రూపొందించిన గ్యాస్ సిలిండర్లను ఎక్కువ ధరకు కొనలేక పలువురు వ్యాపారస్తులు పలువురు గ్యాస్ డీలర్లతో కుమ్మక్కై గృహ అవసరాల కోసమే రూపొందించిన గ్యాస్ సిలిండర్లను కొట్టేస్తున్నారు. బాహాటంగా ప్రభుత్వ సంస్థల ఎదుటే వాటిని వినియోగిస్తున్నా.. అడిగే వారు లేరు. రాజమండ్రి ప్రభుత్వ





ఆసుపత్రిలో నిర్వహిస్తున్న క్యాంటీన్ లో గృహ అవసరాలకు సంబంధించిన గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తున్నారు. ఆ క్యాంటీన్ యజమానికి బయట కూడా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఉన్నాయని, అక్కడ కూడా అనధికారిక గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. సదరు క్యాంటీన్ కోసం మన దయగల రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు ఏకంగా ప్రధాన రహదారినే మూసి వేయించారు. అంతలా ఒకరితో ఒకరు కుమ్మక్కై రోగులు రాకపోకలు సాగించే ప్రధాన రహదారిని మూసేశారు. ఇక గ్యాస్ సిలిండర్ల విషయానికి వస్తే.. క్యాంటీన్లో నాలుగు నుంచి ఐదు సిలిండర్లు స్టాక్ కూడా ఉంటున్నాయని తెలుస్తోంది. దీనిపై విజిలెన్స్ అధికారులు మాత్రం స్పందిస్తున్న దాఖలాలు లేవు. ఇలా బాహాటంగా ఒక ప్రభుత్వ సంస్థ అయిన ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఇంతలా అనధికారిక గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తున్నా.. పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది. దీనిని బట్టి చూస్తే ఇక రాజమండ్రిలో ఏ వ్యాపార సంస్థ అయినా సరే అనధికారికంగా గృహ అవసరాల నిమిత్తం వినియోగించాల్సిన గ్యాస్ సిలిండర్లను యథేచ్ఛగా వాడుకోవచ్చు అన్నమాట. త్వరలో సూర్య వెలుగు తెలుగు జాతీయ దినపత్రికలో మరో కథనం...

## బసవన్న ఆలయం లో

# భక్తులకు అన్నదానం

**గుంతకల్లు ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** పట్టణంలోనీ మూగ బసవన్న ఆలయం లో ఆదివారం అన్నదానం నిర్వహిస్తున్నట్లు గురుస్వామి కె.శంకర్ తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమనికి శంకర్ తన సొంత డబ్బుతో దాదాపు 5000/- రూ ఖర్చు చేసి ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమం గురించి యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్న కు తెలుపగా తన వంతు సాయంగా 3200/- రూ విలువ చేసే కిరాణా సరుకులు పంపిణీ చేసి తన ఉదార స్వభావం ను మరొక సారి చాటుకున్నారు. ఈ అన్నదాన కార్యక్రమం గురించి తెలిపిన వెంటనే స్పందించినందుకు సంస్థ డైరెక్టర్ జయన్న కు కె.శంకర్ మరియు భక్తాదులు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. అన్నదానం అంటే ఆహారాన్ని ఇవ్వడం వివిధ రకాలలో అన్నదానం మహాదానంగా చెప్పారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం గా చెబుతారు. కావున భక్తాదులు మరియు ప్రజలందరూ వచ్చి అభిషేకం మరియు అన్నదాన కార్యక్రమం లో పాల్గొనాలని తెలిపారు.

## బీసీ రాయితీ రుణాలు కొరకు అర్హులైన అభ్యర్థులు

# దరఖాస్తు చేసుకోండి

### మండల టీడీపీ కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు



**యాడికి ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** బీసీ కార్పొరేషన్ రుణాలకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ యాడికి మండల కన్వీనర్ గోర్తి రుద్రమ నాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు. బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కొరకై మండల పరిధిలోని బీసీ వర్గాల వారు అర్హులైన 20 సంవత్సరముల నుండి 60 సంవత్సరముల లోపు వారందరూ దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ వర్గాల వారు ఆర్థికంగా నిలదొక్కు కోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు అని తెలిపారు. అర్హత కలిగిన బీసీ కులాల వారందరూ దరఖాస్తు చేసుకోవాలని మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు ఓ ప్రకటనలో తెలియజేశారు.

# కేంద్ర బడ్జెట్లో ఏపికి మళ్లీ టోపి

### కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి



**వేంపల్లె ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్లీ టోపి పెట్టినట్లుందని, గత పదేళ్ల నుంచి ఏపికి అన్యాయం చేస్తూ వస్తుందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి, మోడీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. శనివారం ఆయన వేంపల్లెలోని విలేకరులతో మాట్లాడుతూ విభజన చట్టంలో సెక్షన్ 46 ప్రకారం రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు విడుదల చేయాలి.. కానీ బడ్జెట్ కేటాయించ లేదన్నారు. కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలి. దీని గురించి బడ్జెట్ లో ప్రస్తావన లేదన్నారు. దీంతో పాటు మిగిలిన హామీలపై ప్రస్తావన లేక పోవడం దురదృష్టకరమన్నారు. కేంద్ర, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఉండికూడా రాష్ట్రానికి ఇంత అన్యాయం జరగడం శోచనీయమన్నారు.

## స్పందన అర్జీల పరిశీలనకు వచ్చిన

# డిఎల్పిఓ నూర్జహాన్

**హొళగుంద ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** మండలంలోని ఎల్లార్తి గ్రామంలో మరియు మండల కేంద్రంలోని బోలబండకు సంబంధించిన స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిశీలనకు



ఆదోని డీఎల్పిఓ నూర్జహాన్ శనివారం మండలానికి ఆకస్మికంగా తనిఖీగావించారు. ఈ తనిఖీల్లో భాగంగా ఆయా పంచాయతీ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీగావించి పలు రికార్డులను పరిశీలించారు. ఎల్లార్తి గ్రామంలో పిండి మిషన్ విషయంలో ఇరు వర్గాల వారు స్పందనలో అర్జీ చెల్లించడం జరిగిందని అదేవిధంగా హొల్గుందలో సైతం పలు ఫిర్యాదులపై ఆమె పరిశీలన గావించారు. అనంతరం మండల కేంద్రంలోని హొళగుంద పంచాయతీ సర్పంచ్ చలువాది రంగమ్మ, మరియు ఆమె తనయుడు తలువాది పంపాపతి, పంచాయతీసెక్రటరీ రాజశేఖర్ గౌడ్ లతో మాట్లాడుతూ రానున్న శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవాలను దృష్టిలో ఉంచుకొని గ్రామంలో పలు కాలనీలలో డ్రైనేజీ వీధిలైట్లు పరిశుభ్రత బ్లీచింగ్ పౌడరు తో పాటు దోమల ఫాగింగులను చేసి రథోత్సవం కోసం వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఈఓపిఆర్డి చక్రవర్తి, వార్డ్ మెంబర్ సుభాన్ ,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి సబ్ జోన్ ఆటల పోటీల్లో రాళ్ల రేవు

# ఉన్నత పాఠశాల హవా

**పెదన ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** గూడూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో జిల్లాస్థాయి సబ్ జోన్ ఆటల పోటీలు శనివారం నిర్వహించారు. ఈ పోటీల్లో కృత్తివెన్ను మండలం రాళ్ళరేవు హై



స్కూల్ విద్యార్థినులు ప్రత్యర్థి విద్యార్థినులను హడలెక్కించారు. సీనియర్స్ విభాగంలో టెన్నికాయిట్, సాఫ్ట్ బాల్ క్రీడలలో ప్రథమ స్థానాలు పొందారు. షటిల్, బ్యాడ్మింటన్, ఖోఖో క్రీడలలో ద్వితీయ స్థానాల్లో సాధించారు. జిల్లాస్థాయి సబ్ జోన్ ఆటల పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థినిలను, వ్యాయామ ఉపాధ్యాయుడు పులిగడ్డ నాగరాజు ను రాళ్ల రేవు హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు జి చంద్రమోహన్, ఉపాధ్యాయులు ఎస్ఎంసి చైర్మన్ ఆరవ మురళీకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. ఇదేవిధంగా జిల్లాస్థాయిఆటల పోటీల్లో కూడా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రధాన ఉపాధ్యాయుడు చంద్రమోహన్ విద్యార్థులకు సూచించారు

# కలియుగ దాన కర్ణుడిగా విశ్వహిందూ ధర్మ పరిరక్షణ అధ్యక్షులు

### భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు నీరాజనాలు

### కిడ్నీ ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న యువతికి 26,000 వేలు ఆర్థిక సహాయం

**తూర్పుగోదావరి గోకవరం 01 సూర్య న్యూస్** కలియుగ దాన కర్ణుడిగా విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు నీరాజనాలు అందుకుంటున్నారు. అయ్యా కష్టాల్లో ఉన్నాం సాయం చేయండి అని ఆయన గుమ్మం తొక్కితే చాలు వారి కష్టాన్ని తన కష్టంగా భావించి, వారి బాధను తీర్చి ఆనందంగా తిరిగి ఇంటికీ పంపిస్తున్నారు. జగ్గంపేట,రాజానగరం, రంపచోడవరం మూడు నియోజకవర్గాల్లో ప్రజలకు విద్యా, వైద్య, ఆర్థికపరంగా ఆయన చేస్తున్న దాన, ధర్మాలకు అవధులు లేవు. కిడ్నీ ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న ఓ యువతీకి కంబాల శ్రీనివాసరావు 26,000 వేలు రూపాయలు సహాయం అందజేశారు. రాజమండ్రికి చెందిన బడుగు దీపిక అనే యువతి రాజమండ్రి ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ చదువుతుంది. రాజమండ్రి నుంచి గోకవరం వచ్చి కంబాల శ్రీనివాసరావు కళాభారతి డాన్స్ స్కూల్లో నాట్యం నేర్చుకుంటుంది. ఆమెకు



కిడ్నీ ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ రాజమండ్రి గౌతమ్ యూరాలజీ కిడ్నీ హాస్పటల్లో చికిత్స పొందుతుంది. ఆమె కుటుంబం ఆర్థికంగా వెనకబడి ఉంది. హాస్పటల్ ఫీజు చెల్లించుకోలేక ఏం చేయాలో తెలియని పరిస్థితిలో బంధువులు గోకవరం తంటికొండ రోడ్డులోని కంబాల శ్రీనివాసరావు గారి కార్యాలయంకు శుక్రవారం రాత్రి వచ్చి అయనను సహాయం కోరగా తక్షణమే స్పందించిన కంబాల శ్రీనివాసరావు గౌతమ్ యూరాలజీ కిడ్నీ హాస్పటల్ ఎండి డాక్టర్ గౌతమ్ రెడ్డితో మాట్లాడి చికిత్స పొందుతున్న యువతి కుటుంబ ఆర్థిక పరిస్థితిని వివరించారు. మానవత్వంతో స్పందించిన ఆయన ఆస్పత్రి ఫీజును చాలా తగ్గించారు. ఆస్పత్రి ఫీజు 26,000 వేలు రూపాయలు మొత్తం కంబాల శ్రీనివాసరావు డిజిటల్ పేమెంట్ ద్వారా ఆసుపత్రికి చెల్లించి, తన గొప్ప మనసును చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, దాసరి ధర్మరాజు, మందపాటి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 02 ఫిబ్రవరి, 2025

## మహాశివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన

# ఈఓ. ఎం. శ్రీనివాసరావు

**శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి 01 సూర్య న్యూస్ :** భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ఫిబ్రవరి 19 నుండి మార్చి 1 వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు





శ్రీశైలంలో వివిధ విస్తృత ఏర్పాట్లు చేయబడుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం సాయంకాలం కార్యనిర్వహణా ధికారి ఎం. శ్రీనివాసరావు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆయా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా లడ్డు ప్రసాద విక్రయ కేంద్రాలు, క్యూలైన్లు, పలు క్యూలు, పార్కింగు ప్రదేశాలు మొదలైనవాటిని పరిశీలించారు.

**లడ్డు ప్రసాదాల విక్రయకేంద్రాల పరిశీలన...** ముందుగా అన్నప్రసాద్భవన ప్రాంగణంలో లడ్డు ప్రసాదాల విక్రయకేంద్రాలను వీరు పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న 15 కేంద్రాలతో పాటు అదనంగా మరో 8 కౌంటర్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వీటిలో దివ్యాంగులకు మరియు వృద్ధులకు (60 సంవత్సరాలు పైబడినవారికి) వేరువేరుగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ప్రసాదాల విక్రయకేంద్రాల వద్ద తగినన్ని సూచికబోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా భక్తులు కోరినన్ని లడ్డుప్రసాదాలు ఇచ్చేందుకు అవసరమైన మేరకు ప్రసాదాలను సిద్ధంగా ఉంచాలన్నారు. అడ్డుప్రసాద తయారీలో కూడా ఎప్పటికప్పుడు పూర్తి శుచిశుభ్రతలను పాటిస్తుండాలని సంబంధికులను ఆదేశించారు. అదేవిధంగా ఏ మాత్రం కూడా నాణ్యత తగ్గకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా లడ్డుప్రసాదాల విక్రయకేంద్రప్రాంగణంలో బండపరుపు ఎటువంటి పగుళ్ళు లేకుండా తగిన మరమ్మతులు చేయాలన్నారు.


**క్యూకాంప్లెక్స్ పరిశీలన:–** క్యూకాంప్లెక్సు పరిశీలన సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ రద్దీ సమయాలలో క్యూలైన్లలో తొక్కిసలాట లేకుండా ఉండేందుకు గాను తగిన స్థాయిలో సెక్యూరిటి సిబ్బందిని, శివసేవకులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ విషయంలో ఇప్పటికే సిద్ధం చేయబడిన ప్రణాళికను అనుసరించి క్యూలైన్లను నిర్వహించాలన్నారు. క్యూకాంప్లెక్స్ మరియు క్యూలైన్లలో నిర్దిష్ట ప్రదేశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన వాటర్ పాయింటులను నీటిసరఫరా సజావుగా ఉండాలన్నారు. అదేవిధంగా శివదీక్షా క్యూలైన్ల నందు మరిన్నీ వాటర్ పాయింట్లను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధముగా క్యూకాంప్లెక్స్ లోని అన్ని శౌచాలయాలలో శుభ్రత నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నారు. అన్ని శౌచాలయాలలో కూడా నిరంతరం నీటి సరఫరా ఉండే విధముగా చర్యలు చేపట్టలన్నారు. భక్తులు చేతులు శుభ్రపరుచుకునేందుకు వీలుగా వాష్ బేసిన్ల వద్ద హ్యాండ్ వాష్ ద్రావణాన్ని కూడా అందుబాటులో ఉంచాలన్నారు.

**కొబ్బరికాయల గోడౌన్ పరిశీలన:–** కొబ్బరికాయల గోడౌన్ పరిశీలనలో భాగంగా కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ ప్రస్తుత విక్రయకేంద్రంతో పాటు అదనంగా మరో రెండు విక్రయకేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ అదనపు కౌంటర్లలో పెద్దసత్రం ముందుభాగంలో ఒక కౌంటరును, రథశాల ఎదురుగా మరో కౌంటరును ఏర్పాటు చేయాలన్నారు. అలాగే భక్తులరద్దీకనుగుణంగా తగినంత స్టాకును ముందస్తుగానే సిద్ధంగా ఉంచుకోవాలని కొబ్బరికాయల గోడౌన్ అధికారులను ఆదేశించారు. అలాగే సరఫరాను పొందేటప్పుడు తప్పనిసరిగా కొబ్బరికాయల నాణ్యతను పరిశీలించాలన్నారు. ఎట్టిపరిస్థితులలో కూడా నాణ్యత విషయములో రాజీపడకూడదన్నారు.

**పార్కింగు ప్రదేశాల పరిశీలన...** పార్కింగు ప్రదేశాల పరిశీలనలో భాగంగా వారు మాట్లాడుతూ పార్కింగ్ ప్రదేశాలు, వాటి పరిసరాలన్నీ కూడా శుభ్రంగా ఉండేందుకుగాను అవసరమైన అన్ని చర్యలను చేపట్టాలన్నారు. అన్ని పార్కింగ్ ప్రదేశాలలో కూడా మంచినీటి సదుపాయం మరియు తగినంత విద్యుద్దీకరణ ఉండాలన్నారు. అలాగే వీలైనంత మేరకు అన్ని ప్రదేశాలలో కూడా తాత్కాలిక శౌచాలయాలను కూడా ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ముఖ్యమైన పార్కింగ్ ప్రదేశాల వద్ద కూడా సమాచార కేంద్రాలను (%మీుఐ × ఎవశ్రీజు౯శీబ జవత్‌వతీం%) ఏర్పాటు చేయాలన్నారు. ఆయా సమాచార కేంద్రాలలో సమాచార కరపత్రాలు కూడా అందుబాటులో ఉంచాలన్నారు. ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు పి.మురళీబాలకృష్ణ, ఎం. నరసింహారెడ్డి, సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో మంత్రులు అనగాని, ఆనం

**శ్రీకాళహస్తి ఫిబ్రవరి 01సూర్య న్యూస్** శ్రీకాళహస్తిలో వెలసిన పార్వతీ సమేత పరమేశ్వరుని శనివారం రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఆనం



రామనారాయణరెడ్డి దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి వీరికి దక్షిణ గోపురం వద్ద సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి కలెక్టరు డాక్టర్ ఎస్.వేంకటేశ్వర్, ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ అధ్యక్షులు నరసింహయాదవ్ తదితరులు పాల్గొన్నారు. కాగా స్వామి అమ్మవార్ల దర్శనం తరువాత మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఆనం రామనారాయణరెడ్డి, స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కలసి అన్నదానం సత్రం పరిశీలించారు. అన్నదానం నిర్వహణపై భక్తుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.

## ముక్కంటి సేవలో హైకోర్టు న్యాయమూర్తి



**శ్రీకాళహస్తి ఫిబ్రవరి 01సూర్య న్యూస్** జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని శనివారం ఏపీ హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ వెంకటజ్యోతిర్మయి కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈమెకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి న్యాయస్థాన 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్, ఆలయ ఈవో టి.బాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర డిజిపి ని మర్యాద పూర్వకంగా కలిసిన తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ




**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 01 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన గౌరవ హరీష్ కుమార్ గుప్తా ఐ.పీ.ఎస్ ని మంగళగిరి రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ ఐ.పీ.ఎస్ మర్యాద పూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# బడ్జెట్లో రాష్ట్రంపై కేంద్రం వరాల జల్లు

### ఇది ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెట్...ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పందించారు. ఆ బడ్జెట్ దేశ చరిత్రలో నిలిచిపోతుందని, రాష్ట్రంపై కేంద్రం వరాల జల్లు కురిపించిందన్నారు. వికసిత్ భారత్ విజన్‌ను ప్రతిబింభించేలా బడ్జెట్ ఉందన్నారు. ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెటన్నారు. మహిళా, పేదల, యువత, వ్యవసాయదారుల సంక్షేమానికి బడ్జెట్ పెద్దపీట వేసిందన్నారు. రానున్న ఐదేళ్లలో ఆరు కీలక రంగాల్లో అభివృద్ధికి ఈ బడ్జెట్ మార్గదర్శకతం చేస్తోందన్నారు. ఏపీకి ప్రత్యేకంగా కేటాయింపులు చేసిందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది కంటే రూ.400 కోట్లు కేటాయించ్చిందని, మొత్తంగా రూ.5,936 కోట్లు ఇస్తున్నట్లు బడ్జెట్‌లో కేంద్రం పేర్కొందన్నారు. విశాఖపట్నం పోర్టుకు కూడా గతేడాదితో పోలిస్తే రూ.445 కోట్లు అధికంగా ఇస్తోందని, మొత్తంగా విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు కేటాయించిందన్నారు. జల్ జీవన్ మిషన్‌లో భాగంగా ప్రతి ఇంటికీ తారునీరు అందించాలన్నది ప్రధానమంత్రి నరేంద్రమోదీ కల అని తెలిపారు. 2028 వరకు జల్ జీవన్ మిషన్ పొడిగింపుతో ఏపీకి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో జల్ జీవన్ నిధులు దుర్వినియోగం చేశారని విమర్శించారు. అలాగే విశాఖ



ప్రాజెక్టులకు నిధులు, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.3,295 కోట్లు, విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, ఆరోగ్య, వ్యవసాయ రంగాలకు ప్రోత్సాహం, ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ.162 కోట్లు, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్‌కు రూ.186 కోట్లు, విద్య, రవాణా, నీటి పారుదల ప్రాజెక్టులకు నిధులు, లెర్నింగ్ ట్రాన్స్‌ఫార్మేషన్ ఆపరేషన్‌కు మద్దతుగా రూ.375 కోట్లు, రాష్ట్ర రోడ్లు, వంతెనల నిర్మాణానికి రూ.240 కోట్లు, ఏపీ ఇరిగేషన్, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్?కి రూ.100 కోట్లు పెంపు, ల్వైవ్లీహుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు రెండో దశకు రూ.242.50 కోట్లు కేటాయించడం అభినందనీయమన్నారు. గత ఏడు నెలల్లో కేంద్రం అమరావతికి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్?కి రూ.11,440 కోట్లు, నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్ కి రూ.14 వేల కోట్లు, వెనుకబడిన జిల్లాలకు రూ.1,750 కోట్లు, గ్రీన్ హైడ్రోజన్ హబ్?కు రూ.1.8 లక్షల కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు రూ.2800 కోట్లు, పారిశ్రామిక కారిడార్లకు రూ.4936 కోట్లు, బీపీసీఎల్ రిఫైనరీకి రూ.95 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. కాగా రాష్ట్రానికి ఇన్ని వేల కోట్లు కేటాయించడం పట్ల ప్రజల తరఫున ప్రధాని మోడీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

### కట్టమీదగంగమ్మను దర్శించిన

## చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి




**చిన్నగొట్టిగల్లు ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** మండలంలోని జంగావాండ్ల పల్లి పంచాయతీ చినిగేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన కట్టమీద గంగమ్మ ఆలయాన్ని చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి శనివారం దర్శించారు. ఆలయ కుంబాభిషేకం తరువాత జరిగే మండల పూజలు జరుగుతున్న వేళ గ్రామస్తుల మరియు మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సహదేవ రెడ్డిఆహ్వానం మేరకు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆలయం వద్దకు చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. వైసీపీ నేతలు సహదేవరెడ్డి, సింహాల మోహన్ లతో పాటు గ్రామపెద్దలు దగ్గరుండి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ప్రభుత్వ విద్యాలయాలలో మందుబాబుల జోరు...!

### ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు

**హొళగుంద ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** విద్యార్థులకు మంచి విద్యాబుద్దులు నేర్పించి,వారికి మార్గదర్శకంగా,ఆదర్శంగా ఉండాల్సిన ఉపాధ్యాయులు మరియు కొంతమంది ప్రభుత్వ



ఉద్యోగులు గాడి తప్పి మద్యం సేవించి పాఠశాలలకు, మరియు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళటం పరిపాటిగా మారింది. వారు మద్యం తాగి వెళుతున్నారని, తప్ప తాగి విధులకు హాజరవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు, మరియు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వ్యక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హొళగుంద మండల పరిధిలోని పలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో కొంతమంది మందుబాబులు ఉన్నారని, మార్గదర్శకంగా ఉండాల్సిన ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు గాడి తప్పుతున్నారని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటీవల మండల పరిధిలోని ముద్దటమాగి గ్రామంలో ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాఠశాలలోనే మద్యం సేవిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులకు దొరికి విద్యార్థులను చితకబాదిన సంఘటనతో జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రధానోపాధ్యాయుడిని తక్షణమే సస్పెండ్ చేసి క్రిమినల్ కేసు నమోదుకు చర్యలు తీసుకున్నారు. అయినా కొంతమంది ప్రభుత్వ విద్యాసంస్థల్లో విధులు నిర్వహిస్తున్న మరికొంత మంది ఉద్యోగులు తమ తీరు మార్చుకోకుండా పాఠశాల,కళాశాల పని సమయాల్లో మద్యం సేవించి విధులకు హాజరు కావడం ఎంతవరకు సమంజసం అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇలా మద్యం సేవించి విధులకు హాజరైతే తమ పిల్లలకు రక్షణ ఎలా ఉంటుందని తల్లిదండ్రులు చర్చించుకుంటున్నారు. తాము ప్రభుత్వ ఉద్యోగులమని తాము ఏమి చేసినా ఏమి కాదులే అన్న నిర్లక్ష్యం,మండల విద్యాధికారుల పర్యవేక్షణ లోపమే ఇలాంటి సంఘటనలకు కారణమని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఇప్పటికైనా మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు మండల పరిధిలోని అన్ని విద్యాసంస్థలను తరచూ పర్యవేక్షణ చేస్తూ, ఆయా పాఠశాల, కళాశాలలో పరిస్థితులను విద్యార్థులతో ఎల్లప్పుడూ చర్చిస్తూ ఉంటే ప్రభుత్వ విద్యా సంస్థల్లో స్థితిగతులు తెలుస్తాయని విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.

### ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ అందచేసిన

## జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

**2,36,331 మంది ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కింద రూ.102 కోట్ల 14 లక్షల 40 వేలు మేర పంపిణి**

**ఒకే రోజు 90 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి**

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** జిల్లాలో సజావుగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, మొదటి రోజే 90 శాతం మందికి ఇంటి వద్దకే వెళ్లి అధికారులు పెన్షన్ పంపిణీ అందచేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలియచేసారు. శనివారం ఉదయం రాజమహేంద్రవరంలోని బొమ్మూరు గ్రామ పంచాయతీ పరిధిలోనీ లబ్ధిదారులకు కలెక్టర్ పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పీ.ప్రశాంతి మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లాలో 2,36,331 మంది ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కింద రూ.102 కోట్ల 14 లక్షల 40 వేలు మేర పంపిణి చెయ్యడానికి ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలో మొత్తం 2,36,331 మందికి గాను 17 కేటగిరిలలో రూ రూ.102,14,40,000 సంబంధించిన మధ్యాహ్నం లోగా 2,12,647 మంది లబ్దిదారులకు పెన్షన్ పంపిణి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆర్.కృష్ణ నాయక్, డిఆర్డిఏ పీడీ ఎన్.వి.వి.ఎస్ మూర్తి, రూరల్ స్పెషల్ ఆఫీసర్ కే.ఎన్.జ్యోతి, ఎంపీడీవో డి.శ్రీనివాస రావు లబ్ధిదారులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





### కోట్లాది మంది భారతీయ పౌరుల

## ఆకాంక్షలను నెరవేర్చే బడ్జెట్

**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన**

**వార్షిక బడ్జెట్ పై స్పందించిన ఎంపీ పురందేశ్వరి**

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించిన వార్షిక బడ్జెట్ కోట్లాది మంది భారతీయ పౌరుల ఆకాంక్షలను నెరవేరుస్తుందని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు,ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. శనివారం పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆమె స్పందించారు. ఈ బడ్జెట్ ఆర్థికవృద్ధిని, దేశ అభివృద్ధిని ప్రోత్సహించే బడ్జెట్ అని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా భారతదేశ వృద్ధిలో కీలకంగా వ్యవహరించే మధ్యతరగతి ప్రజలకు ఊరటనిచ్చే విధంగా బడ్జెట్ ఉందని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు. అలాగే వ్యవసాయం,ఎంఎస్ఎంఈ లు, మహిళలు,యువత ఇలా అన్ని రంగాలను దృష్టి పెట్టుకుని, అన్నింటా వృద్ధిని ప్రోత్సహించే విధంగా బడ్జెట్ ఉందని ఆమె సంతోషం వ్యక్తంచేసారు



# లిటిల్ ఫ్లవర్ హై స్కూల్లో క్రీడా సంబరాలు

**మిర్యాలగూడ టౌన్ ఫిబ్రవరి 01 సూర్య న్యూస్** మిర్యాలగూడ పట్టణం నందు హౌజింగ్ బోర్డు లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో గత మూడు రోజుల నుండి క్రీడా సంబరాలను నిర్వహిస్తూ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. రోజూ జరిగే చదువుల ఒత్తిడి నుండి ఉల్లాసం కోసం ప్రతి సంవత్సరం జనవరి లో మూడు రోజులు క్రీడా సంబరాలను నిర్వహిస్తుంటారు. అందులో భాగంగా ఈ క్రీడా సంబరాలను అత్యంత ఉత్సాహంగా, ఉల్లాసంగా నిర్వహించారు. ఈ క్రీడలలో నర్సరీ నుండి పదవ తరగతి చదువుతున్న బాల బాలికలు చాలా ఆనందంగా పాల్గొని,వివిధ క్రీడాంశాలలో తమ ప్రతిభను చాటారు. స్కూల్ ఆవరణలో జరిగిన ముగింపు, అభినందన కార్యక్రమంలో స్థానిక మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎల్. వీరాస్వామి, షీ టీం ఇన్స్పెక్టర్ కె.నరేష్ లు ముఖ్య అతిథులుగా విచ్చేసి విజేతలను,కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. అతిథులను పూల బొకెలతో స్వాగతం పలికారు. ముఖ్య అతిథులు ప్రసంగిస్తూ క్రీడలు పిల్లల్లో ఆత్మ విశ్వాసాన్ని నింపడమే కాకుండా,మానసికంగా ఉత్సాహవంతులు అవుతారని, శారీరకంగా దృఢంగా తయారవుతారనీ చెప్పారు. వివిధ క్రీడలలో ప్రతిభ కనపర్చిన విజేతలను అభినందిస్తూ




బహుమతులను అందజేశారు. ఇట్టి కార్యక్ర మాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ కె. కె.జయరాజన్ మాట్లాడారు. చదువుతో పాటు సమానంగా క్రీడలకు కూడా ప్రాధాన్యమిస్తూ తమ పాఠశాలలో ప్రతి రోజూ ఆటలను ఆడించడమే కాకుండా ప్రతి సంవత్సరం మూడు రోజులు క్రీడలను స్పోర్ట్స్ మీట్ అనే పేరుతో ఒక పండుగలా నిర్వహిస్తామని, దీని వలన పిల్లల్లో మానసిక వత్తిడి తగ్గి,చురుకుగా తయారవుతారనీ, దానితో పాటు ఆలోచన శక్తి పెరిగి, చదువులో కూడా బాగా రాణిస్తారని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జిన్సి జయరాజన్, హెడ్ మాస్టర్ సుజయ్ కుమార్ టి. ఎం., ఐఐటి ఇన్చార్జి శ్రీ వై.ప్రసాద్ , ప్రైమరీ ఇన్చార్జి రాధిక,పి.ఈ. టి.లు శివ శంకర్,నీలం రమేష్,ఇతర టీచర్లు పాల్గొన్నారు. ఈ క్రీడలలో బాల్ బ్యాలెన్సింగ్, బాంబ్ ఇన్ ద సిటీ డక్ వాకింగ్, బ్యాక్ వాకింగ్, యాక్టివిటీ గేమ్,రన్నింగ్,ఫ్రాగ్ జంపింగ్,కప్ బ్యాలెన్సింగ్, సీడ్ గేమ్, బాటిల్ గేమ్, స్కిప్పింగ్, లెమన్ స్పూన్, త్రో బాల్, డస్టర్ గేమ్, కుంటుడు, ఖో ఖో, స్కిప్పింగ్ మరియు చెస్ వంటి అంశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు.